




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATURDATDAY 20TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 174 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 20 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 174 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

- కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు
- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కెసిఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- సిఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్

న్యూఢిల్లీ,సెప్టెంబరు19 : స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం




## అస్తవ్యస్తమైన జనజీవనం

- హైదరాబాద్‌లో దంచి కొడుతున్న వాన
- వరదల బారిన అనేక ప్రాంతాలు
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి
- పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం
- నాలుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ



**హైదరాబాద్, సెప్టెంబరు19:** హైదరాబాద్‌లో కుండపోత వాన పడుతోంది. హయత్ నగర్ ఎల్బీ నగర్ ప్రాంతాల్లో పడుతున్న వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఏకదాటిగా అరగంట నుంచి జోరు వాన దంచి కొడుతోంది. హైదరాబాద్‌లో కుండపోత వర్షాలతో నగరంలోని అనేక ప్రాంతాలు వరదల బారినుండి తట్టుకోలేకపోయాయి. బల్కంపేట అండర్‌పాస్‌లో వరద నీటిలో చిక్కుకుని ఒకరు మృతి చెందగా, హబీబ్ నగర్‌లో మామా అల్లుళ్లు వరదనీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. ముషీరాబాద్‌లో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వర్షాల కారణంగా నగరంలో

## ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

- రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం
- మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను ప్రారంభించిన సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబరు19 :** ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరికాన్ని నిర్మూలిస్తాం, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే పేదరికం అంతం అవుతుందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడం తమ సంకల్పమని చెప్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. హైటెక్ సిటీలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సరస్ మేళాను పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి,



## చిక్కుల్లో రాహుల్‌గాంధీ


ఎన్నికల కమిషనర్‌పై ఆరోపణలు

న్యూఢిల్లీ, ఆగస్టు19: ఓట్ల చోరీపై నిర్వహించిన ప్రెస్ మీట్‌తో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చిక్కుల్లో పడ్డారు. దేశంలో ఓట్ల చోరీపై ఢిల్లీలోని కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం ఇందిరా భవన్‌లో రాహుల్ విలేకరుల సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మీటింగ్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఓటు దొంగలను, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్న వ్యక్తులను ఆయన రక్షిస్తున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఓట్ల తొలగింపునకు పాల్పడుతున్నట్టు ఆరోపించారు. కర్ణాటకలోని ఆలంద్, మహారాష్ట్రలోని రజోరా నియోజకవర్గాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రెస్ మీట్‌లో ఓట్లు ఎలా చోరీకి గురవుతున్నాయో వివరిస్తూ ఓ ఫోన్ నంబర్‌ను రాహుల్ ప్రదర్శించారు. అది ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన అంజనీ మిశ్రా అనే వ్యక్తి ఫోన్ నంబర్. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత ఆ నంబర్‌కు ఫోన్ కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై అంజనీ మిశ్రా అసహనం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రెస్ మీట్ తర్వాత దేశం నలుమూలల నుంచి నిరంతరాయంగా కాల్స్ వస్తున్నట్లు చెప్పారు. ఆ ఫోన్ నంబర్‌ను తాను 15 ఏళ్లుగా ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. అంతేకాదు ఓటరు తొలగింపుకు సంబంధించి తాను ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో రాహుల్ తన నంబర్‌ను ప్రస్తావించడం చూసి షాక్ అయినట్లు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు అంజనీ మిశ్రా మీడియాకు తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.



## పులి దాడిలో ముగ్గురు మృతి

తెలంగాణ సరిహద్దుల్లో ఘటన





## ఒక్కరోజులో 404 కేసులను ఎలా విచారిస్తారు?

- కేసులను త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశం మంచిదే
- సమాచార కమిషన్?ను నిలదీసిన తెలంగాణ హైకోర్టు

**హైదరాబాద్, సెప్టెంబరు19 :** కేసులను త్వరగా పరిష్కరించాలన్న ఉద్దేశం మంచిదే అయినా ఒకరోజు 404 కేసులను ఎలా విచారిస్తారని సమాచార కమిషన్?ను హైకోర్టు నిలదీసింది. 404 అప్పీళ్లకు సంబంధించిన ఫైళ్లతో పిటిషనర్? ఎలా రాగలరని ప్రశ్నించింది. కేసుల నంబర్లు లేకుండా విచారణకు హాజరు కావాలంటూ ఇచ్చిన నోటీసు చెల్లదని పేర్కొంది. సమాచారం హక్కు చట్టం కింద కోరిన సమాచారానికి సంబంధించి స.హ. కార్యకర్త వి.శ్యామ్ కమిషన్ ముందు 404 అప్పీళ్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై విచారణకు వివరాలతో ఈ నెల 18న హాజరు కావాలని కమిషన్ నోటీసులిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ శ్యామ్ గురువారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా,

## సమర్థ నీటి నిర్వహణతో కరువును

# పారద్రోలుతాం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రెండో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రాజెక్టులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీ, తెలంగాణలో మెజారిటీ- ప్రాజెక్టులు తాను ప్రారంభించినవే అని వెల్లడించారు. తొలిసారి అనంతపురంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇవ్వడం ప్రారంభించామని అన్నారు. ఉపాధి లేక పాలమూరు జిల్లా నుంచి వలసలు వెళ్లేవారు అని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లాకు శ్రీశైలం జలాలు అందించామని తెలిపారు. నల్గొండకు లిఫ్ట్ ద్వారా ఎడమ కాలువ నీళ్లిచ్చామన్నారు. నదుల అనుసంధానంతో సాగుకు ఊతమని వాజ్‌పేయికి సూచించానని తెలిపారు. అప్పుడు టాస్క్‌ఫోర్స్ వేసినా అనంతర పరిణామాలతో ముందుకు సాగలేదన్నారు. నదుల అనుసంధానం చేయాలని ప్రధాని మోదీకి సూచించానని తెలిపారు. నదుల అనుసంధానానికి కొన్ని రాష్ట్రాలు సిద్ధంగా లేవని మోదీ చెప్పారన్నారు. చొరవ చూపిన రాష్ట్రాలు ముందుకెళ్లాలని మోదీ సూచించారని తెలిపారు. సరైన సమయంలో గంగా, కావేరి అనుసంధానం చేపడతామన్నారు. నదుల అనుసంధానం బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. 2020 కి పూర్తి కావాల్సిన ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం చెడ గొట్టిందన్నారు. ఇది నా పూర్వ జన్మసుకృతం.. మొత్తం 40 నదులు, 19 లక్షల వ్యవసాయ పంపుసెట్లు- ఉన్నాయి. నదులు అనుసంధానించి నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. 2014-19 కాలంలో నీటిపారుదలకు రూ.68,417 కోట్లు- ఖర్చు చేశామన్నారు. వైసీపీ పాలనలో రూ.28,376 కోట్లు- మాత్రమే ఖర్చు చేశారు. ఈ ఏడాది నీటిపారుదలకు రూ.12,454 కోట్లు- ఖర్చు చేశాం. ఐదేళ్లలో నీటిపారుదలకు రూ.70 వేల కోట్లకుపైగా ఖర్చు చేస్తామన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టుల పూర్తికి చర్యలు చేపడతామన్నారు. మేజర్, మీడియం రిజర్వాయర్లలో 94 శాతం నీళ్లు వచ్చాయన్నారు. ఏ పని చేసినా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి చేస్తుంది. మాకు నీళ్లు కావాలి అని ప్రకాశం జిల్లా వాళ్ళు చాలా సందర్భాల్లో అడిగారు. వెలిగొండ కు నీళ్లు ఇచ్చామని వైసిపి అబద్ధాలు చెప్పింది. 2059 కోట్ల ఖర్చు తో వచ్చే జులైకు ప్రకాశంలో కనిగిరి.. మార్కాపురం.. ఎర్రగొండపాలెం..కు నీళ్లు ఇచ్చే ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. గత 5 సంవత్సరాల ప్రభుత్వ కాలం లో ప్రాజెక్ట్ లకు గ్రీజ్ కూడా పెట్టలేదు.. శ్రీశైలం ప్రాజెక్టు కు 204 కోట్ల తో టెండర్ల కు ఆహ్వానం.. వైసిపి పార్టీ కి సాగునీటి పై సరి అయిన విధానం లేదని సె-టైర్లు వేసిన ముఖ్యమంత్రి... అసెంబ్లీ హాలులో గత వైసీపీ ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టుల పై మాజీ ముఖ్యమంత్రి తోపాటు-, మంత్రులు మాట్లాడిన వీడియోలను అసెంబ్లీలో ప్రదర్శించిన ముఖ్యమంత్రి... కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదు... సంకల్పబలం గట్టిగా ఉంది కాబట్టి పులివెందులకు సైతం నీటిని ఇచ్చాం అని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బాధ్యతగా ప్రవర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం 903 కోట్ల
రూపాయలు ఖర్చు చేస్తే, కప÷ ఆ ప్రాజెక్ట్ ను నిలిపి వేసింది... ఏ పని చేసినా ఈ ప్రభుత్వం ప్రాధాన్య కార్యక్రమంగా చేస్తాము... కరువు జిల్లా గా ఉన్న ప్రకాశం జిల్లా కు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా నీరు అందించేందుకు 1996 వ సంవత్సరం లో పునాది వేశాను.. 4306 కోట్ల ఖర్చు చేసాము,మరొక 2059 కోట్లు- ఖర్చు చేసి ఉంటే ప్రాజెక్ట్ పూర్తి అయ్యేది... కానీ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే గత ప్రభుత్వం హడావుడి గా ప్రారంభించింది.. ప్రకాశం పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం చేసేందుకు వచ్చే ఏడాది జులై వరకు పూర్తి చేస్తామన్నారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు- ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం. శ్రీశైలంలో నిల్వ చేసిన నీళ్లు సీమ, హంద్రీనీవా, గాలేరు-నగరికి; మల్యాల నుంచి కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తరలించాం. పులివెందులలోని చెరువులకూ నీళ్లందించాం. హంద్రీనీవా ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.13 వేల కోట్లు- ఖర్చు చేశాం. దీని ద్వారా 40 టీ-ఎంసీల నీళ్లు తరలించగల్గుతున్నాం. హంద్రీనీవా మార్గంలో 6 రిజర్వాయర్లు పూర్తి చేశాం. తుంగభద్ర ప్రాజెక్టులో దెబ్బతిన్న 33 గేట్ల మరమ్మతులు చేశాం. శ్రీశైలం స్పిల్‌వే రక్షణకు రూ.204 కోట్లతో -టెండర్లు పిలిచాం. త్వరలో పూర్తిచేస్తాం. సోమశిల ప్రాజెక్టు మరమ్మతులు వచ్చే సీజన్‌కల్లా పూర్తి చేస్తాం. గత పాలనలో చిత్తూరు జిల్లాలో ప్రీ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టారు. వైకాపా వర్గీయుల కోసం రూ.2,144 కోట్లతో ప్రాజెక్టు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించడంతో ఎన్‌జీటీ- సుప్రీం కోర్టుకు వెళ్లింది. పనులు నిలిపివేయించిన కోర్టు.. రూ.100 కోట్లు- ఫైన్ వేసి, రూ.25 కోట్లు- కట్టాలని చెప్పింది. వైకాపా నేతలు చేసిన తప్పులకు ప్రభుత్వం రూ.25 కోట్లు- జరిమానా కట్టింది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అస్తవ్యస్తమైన

# జనజీవనం

ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి జనజీవనం స్తంభించిపోయింది. మురుగు కాలువలు నిండి ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఈ వర్షాలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వరద నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం గూడూరు వద్ద చిన్నేటి వాగులో వరద ఉప్పొంగి ప్రవహిస్తున్న సంఘటనలో ఒక యువకుడు కొట్టుకుపోయాడు. భారీ వర్షాల కారణంగా వాగులో వరద పెరిగి, లెవెల్ బ్రిడ్జి పైకి నీరు చేరింది. ఈ బ్రిడ్జిని దాటుతున్న సమయంలో యువకుడు వరద నీటిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటన తీవ్రమైన ప్రమాదాన్ని హెచ్చరిస్తుంది. వాగుల ద్వారా ప్రయాణించే ముందు వాటి నీటిమట్టం గురించి జాగ్రత్త వహించాలని అధికారులు సూచిస్తున్నారు. యువకుడిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోంది.
కాగా ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్? వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. హైదరాబాద్? వాతావరణ కేంద్రం నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్ ఈ నాలుగు జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణ అక్టోబర్ మొదటి వారంలో ఉంటుందని తెలిపింది. ఇటీవల హైదరాబాద్? మహానగరంలో ఆకస్మికంగా మేఘాలు గర్జిస్తుండటంతో కుండపోత వానలు పెరిగాయి. రహదారులు కాలువలుగా, కాలనీలు చెరువుల మాదిరి తలపిస్తున్నాయి. లోతట్టులో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఆదివారం దురదృష్టవశాత్తు ముగ్గురు వ్యక్తులు నాలాల్లో గల్లంతయ్యారు. ఎవరైనా గల్లంతైయిన 24 గంటల అనంతరం మృతి చెందినట్లుగా అధికారికంగా ధ్రువీకరిస్తున్నారు. తక్కువ టైంలో ఎక్కువ వర్షం కురవడం ఒక సమస్య అయితే నాలాల నిర్వహణ సక్రమంగా లేకపోవడం మరో కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. నగరంలోని నివాసాల్లో వరద ఇంకడం లాంటి ఏర్పాట్లు ఎక్కడా లేవు. ఇళ్లపై కురిసిన వర్షపు నీరు నేరుగా రోడ్ల మీదకే వస్తోంది. మొత్తం కలిసి ఏరులై ఉధృతంగా ప్రవహిస్తోంది. మరోవైపు అవసరాలకు సరిపడా వరద కాలువల నిర్మాణాలు లేవు. ఉన్నవాటిలో పూడిక తీయకపోవడం వల్ల ఆక్రమణలు పెరిగిపోవడంతో అవి చిన్నగా మారిపోయాయి. వరద సంభవించినప్పుడు దాని తీవ్రత తగ్గించడానికి ఏర్పాటు చేసిన భూగర్భ ట్యాంకులు సైతం నామమాత్రంగా మారాయి.

# ఇందిరా మహిళా శక్తి ద్వారా పేదరిక నిర్మూలన

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ప్రాంగణాన్ని ఆరంభించిన మంత్రి సీతక్క వెంట స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బాలల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి, మహిళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బంద్రు శోభ, వ్యవసాయ కమిషన్ సభ్యురాలు భవాని రెడ్డి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, అదనపు సీఈవో కాత్యాయిని, స్త్రీనిధి ఎండి విద్యాసాగర్ రెడ్డి, ఊ÷ఔ-ఐశశి సీఈవో సీతా పల్లచోళ తదితరులు పాల్గొన్నారు. సాంప్రదాయ కళాకారులు ఘన స్వాగతం పలకగా, డప్పుల చప్పుళ్లతో మారుమోగిన ఇందిరా మహిళా శక్తి ప్రాంగణంలో తెలంగాణ చరిత్ర, పోరాటాలకు చెందిన కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టు-కున్నాయి. మహిళా సంఘాలు ఏర్పాటు- చేసిన స్టాల్స్ ను మంత్రి సీతక్క స్వయంగా స్టాల్స్‌ను సందర్శించి మహిళలతో మాట్లాడి ఉత్పత్తులను కొనుగోలు చేశారు. సరస్ మేళా ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ హైటెక్ సిటీ వంటి విలువైన ప్రదేశాన్ని గ్రామీణ మహిళల చేతివృత్తులు, ఉత్పత్తుల ప్రదర్శన కోసం కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి మహిళను కోటీ-శ్వరురాలిని చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఇప్పటివరకు బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు రూ. 27 వేల కోట్ల రుణాలను సమకూర్చినట్లు- వెల్లడించారు. మహిళలు బ్యాంకుల నుంచి తాము తీసుకున్న రుణాలను 98 శాతం రీపేమెంట్ చేస్తున్నారని, అందువల్ల బ్యాంకులు మరింత ఉత్సాహంగా సహకరిస్తున్నాయని మంత్రి తెలిపారు. చిరు వ్యాపారాలతో ప్రారంభమైన మహిళా శక్తి ఇప్పుడు పెద్ద వ్యాపారాల్లో అడుగుపెడుతోందని, నారాయణపేటలో మహిళా సమాఖ్య విజయవంతంగా పెట్రోల్ బంకును నడుపుతోందని, ఆరు నెలల్లో రూ. 15.50 లక్షల ఆదాయం సంపాదించిందని పేర్కొన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్టులు, పలు వ్యాపారాలను మహిళా సంఘాలకు అప్పగిస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉంటే కుటు-ంబం, సమాజం సంతోషంగా ఉంటు-ందని అన్నారు.
మహిళలకు అవకాశాలు కల్పిస్తే వారు ఆకాశాన్ని చీల్చి అంతరిక్షంలోకి వెళ్ళగలరని నిరూపించారని గుర్తుచేసిన మంత్రి, మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని హామీ ఇచ్చారు. బ్యాంక్స్ రుణాల ద్వారా వడ్డీ వ్యాపారుల దోపిడీని అడ్డుకున్నామని, మహిళా సంఘాలు క్రమశిక్షణ, నమ్మకానికి ప్రతీకలుగా నిలుస్తున్నాయని చెప్పారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యమని, ఈ ప్రయత్నం తరహాలోనే హైదరాబాద్‌లో మరికొన్ని ప్రదేశాలను కూడా మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు కేటాయిస్తామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు కోటీ-శ్వరులుగా ఎదగాలని పిలుపునిచ్చిన మంత్రి సీతక్క, ఈ సందర్భంగా మహిళా సంఘాలకు లోన్లు సులభంగా అందజేస్తున్న పలువురు
బ్యాంకర్లను సన్మానించారు.

## ఒక్కరోజులో 404 కేసులను

# ఎలా విచారిస్తారు?

జస్టిస్ టి.మాధవీ దేవి విచారించారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ సమాచార కమిషన్ చీఫ్ కమిషనర్ పోస్టు ఏడాదిన్నర పాటు ఖాళీ ఉండటంతో 17 వేలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పిటిషనర్ 404 అప్పీళ్లు దాఖలు చేయగా, మరో ఇద్దరు 980, 832 చొప్పున దాఖలు చేశారన్నారు. వీటిలో కొన్నింటిని గడువులోగా పరిష్కరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, అందులో భాగంగానే పిటిషనర్‌కు నోటీసు జారీ చేశారని తెలిపారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఒకేరోజు 404 కేసులపై విచారణ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఈ నెల 11న ఇచ్చిన నోటీసును రద్దు చేస్తున్నామని, కేసుల వివరాలతో తాజాగా ఇవ్వాలని కమిషన్‌కు ఆదేశిస్తూ పిటిషన్‌పై విచారణను మూసివేసింది.స.హ.చట్టం కింద సమాచారం కోసం ముగ్గురు అర్జీదారులు అప్పిలేట్ అథారిటీకి వందల కొద్దీ దరఖాస్తులు సమర్పించారు. పురపాలక, ఆర్థిక, రెవెన్యూ శాఖల్లో వేసినట్లు రాష్ట్ర సమాచార కమిషన్ గుర్తించింది. స.హ.చట్టం కింద సరైన సమాచారం రాకుంటే అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేయొచ్చు. ఈ మేరకు ముగ్గురు వ్యక్తులు వేర్వేరు జిల్లాల్లోని పలు విభాగాల పరిధిలో దాదాపు 2,500 దరఖాస్తులు చేశారు. గురువారం ఇక్కడ ఆర్టీఐ కార్యాలయంలో ప్రధాన సమాచార కమిషన్ నేతృత్వంలోని ఐదుగురు కమిషనర్ల ఆధ్వర్యంలోని పూర్తిస్థాయి బెంచ్ వీటిపై విచారించింది. 2023 చివరి వరకు శ్రీనివాస్ రెడ్డి ఆర్థికశాఖ బడ్జెట్, ఖర్చుల వివరాలపై సమాచారం తీసుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది. మరో దరఖాస్తుదారుడు వడ్డే శ్యామ్ పురపాలక శాఖ చార్మినార్ జోన్ పరిధిలో ఎన్ని భవనాలకు నిర్మాణ అనుమతులిచ్చారు? ఎందరికి నివాస యోగ్యతపత్రాలు మంజూరు చేశారన్న విషయాలపై సమాచారం కోరినట్లు వివరించింది. మహ్మద్ అష్రఫ్ పాఠశాల విద్య, హోం, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమాచారం అడిగారని పేర్కొంది.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది
ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.
హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ ఫిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ- అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పులి దాడిలో ముగ్గురు మృతి

**హైదరాబాద్, సెప్టెంబరు19**

: తెలంగాణ సరిహద్దుల్లో పులుల దాడులు దడ పుట్టిస్తున్నాయి. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో జరిగిన ఈ పులుల దాడుల్లో ముగ్గురు మృత్యువాత పడ్డారు. ఒకే రోజు వేర్వేరు చోట్ల ముగ్గురిపై దాడి చేశాయి. మృతుల్లో ఓ మహిళ, ఓ పురుషుడు, ఓ బాలుడు ఉన్నాడు. ఈ మూడు ఘటనలతో చంద్రపూర్ జిల్లాలో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా బ్రహ్మపురి అటవీ ప్రాంతంలో పులి దాడిలో లాఖపూర్ గ్రామానికి చెందిన సునీల్ రౌత్ (32) అనే పశువుల కాపరి మృతి చెందాడు. గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో పశువులు మేపడానికి వెళ్లిన సునీల్ పై పొదల్లో దాక్కుని ఉన్న పులి దాడి చేసి చంపేసింది. చిమూర్ తాలూకాలోని మౌజా లావరీ గ్రామానికి చెందిన మహిళ విద్యా కైలాస్ మస్రామ్ (40) తన పొలంలో పనికి వెళ్లినప్పుడు ఆమెపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనతో మౌజా లావరీ గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సిందేవాహి తాలూకాలోని గడ్బోరి గ్రామంలో గురువారం రాత్రి ప్రశీల్ బాబన్ మంకర్ (9)అనే బాలుడిని ఇంటి ప్రాంగణం నుంచి చిరుత పులి అటవీ ప్రాంతంలోకి లాక్కెళ్లింది. అటవీ ప్రాంతంలో బాలుడి మృత దేహం గుర్తించారు. ఈ ప్రాంతంలో వన్య ప్రాణులతో ముప్పు ఉందని గ్రామస్తులు బిక్కు బిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

### ఓటరు జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబరు19 : 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరి పోలిన కేటగిరీగా పరిగణిస్తామని తెలిపారు. కేటగిరీ బి-2002 జాబితాలో పేరు లేదు, కానీ వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 కన్నా ముందు అయి ఉండాలని, అటువంటి వారు ఎన్నికల సంఘం సూచించిన 11 డాక్యుమెంట్లలో కనీసం ఒక్కటి సమర్పించాలని తెలిపారు .కేటగిరీ సి లో 2002 జాబితాలో పేరు లేదు, వ్యక్తి పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2002 మధ్య (తద్వారా 18 సంవత్సరాలు కన్నా తక్కువ వయస్సు) అటువంటి వారు ఒక స్వీయ డాక్యుమెంట్, కుటుంబ సంబంధిత డాక్యుమెంట్ మర్పించాలని తెలిపారు. కేటగిరీ డి-2002లో పేరు లేదు, 2004 తరువాత జన్మించినవారు కానీ, 2025 జాబితాలో పేరు ఉందంటే ఒక స్వీయ డాక్యుమెంట్, తల్లిదండ్రుల డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. ఈ నెల 24వ తేదీగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వారీగా నివేదికలు రూపొందించాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం పిల్లలు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను ఎన్నికల విభాగం అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు.



# త్వరలో టూరిజం కాన్‌క్లేవ్

### పెట్టుబడుల ఆకర్శణ లక్ష్యం

### మంత్రి జూపల్లి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబరు19 : తెలంగాణలో త్వరలోనే అత్యున్నత స్థాయి టూరిజం కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు- మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఈ టూరిజం కాన్‌క్లేవ్ ఏర్పాటు- చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టూరిజం శాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం ట్రావెల్, టూరిజం ఫెయిర్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు.
కొత్త పర్యాటక విధానం ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలకు కాంక్లేవ్ దోహదం చేయనుందని తెలిపారు. టూరిజం రంగంలో పెట్టు-బడులు పెట్టాలని సూచించారు. పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ప్రపంచ స్థాయి పర్యాటకానికి కావాల్సిన వనరులన్నీ తెలంగాణలోనే ఉన్నాయని వివరించారు. తెలంగాణ పర్యాటకానికి తగిన స్థాయిలో ప్రచారం లభించలేదని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. ఎగ్జిబిటర్లు, ట్రావెల్ , హాస్పిటాలిటీ- రంగంలో తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 21వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ బతుకమ్మ పండుగ వేడుకలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. చారిత్రక వెయ్యి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ వేడుకలు ప్రారంభం అవుతాయని జూపల్లి తెలిపారు.

# దుబే కాలనీలో 'మన బస్తి బాట' 6వ రోజు..





## సమస్యలను విన్న మారబోయిన రవి యాదవ్

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 18 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ దుబే కాలనీలో మన బస్తి బాట కార్యక్రమం యొక్క 6వ రోజు విజయవంతంగా నిర్వహించబడింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ ఉదయం 7గంటలకే దుబే కాలనీ చేరుకుని, ప్రజల చెప్పిన సమస్యలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు తాగునీటి సరఫరా లోపం, వీధులు గల్లీలలో డ్రైనేజీ సమస్యలు, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం, రోడ్లపై చెత్త అశుభ్రత వ్యర్థాలు, దోమల వల్ల వచ్చే వ్యాధులు, లింగంపల్లి రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రోడ్డుపై ఓపెన్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది, ట్రాన్స్‌ఫార్మర్‌ను నెట్‌తో కప్పాలి, మున్సిపల్ అధీనంలోని పార్కుల శుభ్రపరిచే కార్యక్రమం పూర్తి కాకపోవడం, అభివృద్ధి పనులు నిలిపివేయడంపై రవి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ త్వరితగతిన పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా ప్రాథమిక విధి. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను నిరంతరం పని చేస్తూనే ఉంటాను. దుబే కాలనీ ప్రజల అవసరాలను త్వరితగతిన పరిష్కరిస్తాను. ఈ కార్యక్రమం లో మల్లేష్ ముదిరాజ్, స్వామినాథ, ప్రభాకర్ గౌడ్, వెంకటరెడ్డి, సోమనాథ్, శ్రీకాంత్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్, నవీన్ గౌడ్, సత్తి గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, రాంబాబు, స్వామి ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, రాజు గౌడ్, జంగాయ, బాలరాజు, శంకర్, మున్నా, కృష్ణ, ఇళ్ల మల్లేష్, శివాజీ, వెంకటేష్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# సక్రమంగా విధులు నిర్వహించండి

## -ప్రాజెక్ట్ ఆఫీసర్ జనార్ధన్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

ఉద్యోగులు గైర్హాజరు శాతాన్ని తగ్గించుకొని, సక్రమంగా విధులు నిర్వహించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్ అన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఆగస్టు 31 వరకు 80 పనిదినాలు (మస్టర్లు) కూడా చేయని ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు సిఎన్ సిఓఏ క్లబ్ నందు శుక్రవారం కౌన్సిలింగ్ ను నిర్వహించారు. అడ్రియాల లాంగ్ వాల్ గనిలో గైర్హాజరు అవుతున్న 141 మంది ఉద్యోగులను గుర్తించి వారి కుటుంబ సభ్యులతో సహా కౌన్సిలింగ్ కు ఆహ్వానించారు. 75 మంది కౌన్సిలింగ్ కు హాజరైనారు. వారికి కమిటీ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరి గైర్హాజరుకు గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. అనారోగ్య సమస్య లు ఉన్న ఉద్యోగులు కంపెనీ అందించే వైద్య సదుపాయాలను ఉపయోగించుకొని సంపూర్ణ ఆరోగ్యం తో విధుల్లో చేరాలని,

ఉద్యోగుల గైర్హాజరు కారణంగా మీ కుటుంబ సమస్యలతోపాటు సంస్థ ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, మీ కుటుంబ సభ్యుల భవిషత్తు కోసం గైర్హాజరు కాకుండా విధులకు హాజరు కావాలని అడ్రియాల లాంగ్ వాల్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్ తెలిపారు. అంతర్గత నియామకాల ద్వారా ఉద్యోగాలు పొంది పదోన్నతులు సాధిస్తున్న ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని, విధులకు సక్రమంగా హాజరుకావాలని తెలిపారు. గైర్హాజరు కౌన్సిలింగ్ కు హాజరైన ఉద్యోగులు భవిష్యత్తులో తమ ప్రవర్తన మారకపోతే తగిన చర్యలను తీసుకోవాల్సి వస్తుందని, రానున్న 3 నెలల లో నిర్దేశించిన మాస్టరు చేయనియడల తగిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈకార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పద్మ, డివైపిఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పిఓలు పి.రాజేశం, రవిచంద్ర, సంక్షేమ అధికారి మధు, పిట్ సెక్రటరీలు గంగాధర్, శర్వాన్, సేవా సంయుక్త కార్యదర్శి బి.అరుణ, అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ,కార్తీక వివోఎల మహిళా సంఘం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహణ.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ :-**

అర్పణపల్లి గ్రామంలో అక్షయ,కార్తీక వివో ల మహిళా సంఘం ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలను మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో సమర్పించి,సాంప్రదాయ బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా చిన్నారుల నుండి పెద్దల వరకు ఉత్సాహంగా పాల్గొని వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా,స్థానిక కళాకారిణుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. మహిళలు తమ బతుకమ్మల అందాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక ఈ పండుగ ద్వారా మహిళల ఐక్యత, స్నేహభావం,సాంస్కృతిక పరిరక్షణ మరింత బలపడుతుంది. రాబోయే తరాలకు ఈ సంప్రదాయాన్ని చేరవేయడం మనందరి బాధ్యత" అని తెలిపారు. మొత్తం వేడుకలో మహిళల ఉత్సాహం, సాంస్కృతిక ప్రదర్శనలు, బతుకమ్మల అందం,పాటల సందడి కలగలిపి బతుకమ్మ పండుగ వాతావర సజీవంగా మార్చాయి. ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. ఇది మహిళల ఐక్యతకు, ఆనందానికి నాంది పలికే పండుగ" అని అన్నారు.

# పరామర్శ

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఆర్జి3, ఏపీఏ బీసీ, ఓ బి సి లైసెన్ ఆఫీసర్ డీజీఎం ఐఈడి చంద్రశేఖర్ ని శుక్రవారం తన స్వగృహం గోదావరిఖనిలో పరామర్శించిన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సింగరేణి బిసి ఓబీసీ అధ్యక్షులు నాగేశ్వరరావు , ప్రధాన కార్యదర్శి నల్లపూరి రమేష్ , సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు ప్రకాష్, నరేంద్రబాబు, పేరం రమేష్, సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల రమేష్, బత్తుల పోశం తదితరులు.



# విజయదశమి ఉత్సవాలకు స్థల పరిశీలన.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విజయదశమి నాడు రావణాసురుడి వధ స్థలం కోసం పరిశీలన కొరకు గురువారం రామ మందిరంలో ప్రముఖుల సమావేశంలో నిర్ణయించుకోవడంతో శుక్రవారం గ్రామ మాజీ సర్పంచులు,పుర ప్రముఖులు,మాజీ మార్కెట్ చైర్మన్,అన్ని వర్గాల వారు మరియు తదితరులు వివిధ పార్టీ కార్యకర్తలు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది,జాటోతు హరీష్ నాయక్,కేసముద్రం మున్సిపాలిటీ మండల ముత్యాలమ్మ బొడ్రాయి కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక




**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)**

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఓదెల హైస్కూల్ విద్యార్థి ఎంపిక

స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి సూర్యచంద్ర రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అని ప్రధానోపాధ్యాయురాలు పద్మ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మంచి నైపుణ్యం పొంది జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు రాజేందర్ రెడ్డి పిడి మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28 వరకు నిజాంబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీలు ఉంటాయి అని తెలియజేశారు అనంతరం కబడ్డీలో ఎంపికైన విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# కోర్టు విధులను పరిష్కరించిన న్యాయవాదులు



**ఓదెల /పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్ )**

శుక్రవారం ఓదెల జూనియర్ సివిల్ కోర్టు నిధులను బహిష్కరించిన న్యాయవాదులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఇటీవల న్యాయవాదుల పై జరిగిన దాడిని ఖండిస్తూ ఓదెల జూనియర్ సివిల్ కోర్టు విధులని బహిష్కరించడం జరిగిందని అన్నారు న్యాయవాదులు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుచ్చేయాలి అని డిమాండ్ చేసినారు కార్యక్రమంలో. అంబాలా నర్సయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ, వంగల యుగేందర్ రెడ్డి, మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన రేణుకుంట్ల లక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మీ వాళ్ళ చిన్న కూతురు రేణిగుంట శ్యామల తో జడ్.పి.హెచ్.ఎస్ బేగంపేట పాఠశాలలో చదువుకున్న 2007-08 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి 8600 రూపాయలు 25 కేజీల రైస్ బ్యాగ్ ని గురువారం శ్యామల ఇంటి వద్ద అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ వర్కర్ నాంపల్లి కుమార్ మాట్లాడుతూ నిరూపెదరాలైన లక్ష్మీ కుటుంబానికి స్నేహితులంతా చేయి చేయి కలిపి ఆపదలో మేము వున్నాము అంటూ ప్రతి ఒక్కరు సహాయం చేయడం సంతోషకరమని మరిన్ని మంచి కార్యక్రమాలు చేయాలని అన్నారు. తమ కుటుంబానికి కొంత వరకు చేయూతనిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్కరికీ పేరు పేరునా శ్యామల కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రేణికుంట్ల సురేష్ , గోగుల శ్రీకాంత్, అడిచెర్ల చంద్ర మోహన్, గోవిందుల రాజ్ కుమార్, కూరతోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో వివేకవర్ధిని విద్యార్థుల ప్రతిభ.



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ :**

కేసముద్రం మండల కేంద్రానికి చెందిన శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ విద్యార్థులు మహబూబాబాద్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ డ్రామా పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు పింగిలి సాత్యకి శాన్వి బోళ్ల దర్శిని భూక్య దివ్య చందన వైష్ణవి ప్రణీత మనసుని కారుణ్యలు పాల్గొని సైన్స్ డ్రామా కాంపిటీషన్లో భాగంగా ఆధునిక వ్యవసాయంలో సామాన్య రైతులు అనుసరించాల్సిన పద్ధతులపై డ్రామా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గైడ్ టీచర్ గా వ్యవహరించిన మేకల విష్ణును,విద్యార్థులను కరస్పాండెంట్,ఉపాధ్యాయులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్,ఆట వస్తువులు పంపిణీ.

**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ :**

లయన్స్ క్లబ్ మూడు వందల ఇరవై ఎఫ్ గవర్నర్ కె చంద్రశేఖర్ ఆర్య పుట్టినరోజు సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీలోని సబ్ స్టేషన్ తండ అంగన్వాడి సెంటర్లో విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్,ఆట వస్తువులు కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మామిడి అశోక్ సహకారంతో అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్,ఫాస్ట్ జోనల్ చైర్మన్ శ్రీరాములు,సభ్యులు బోగోజు నాగేశ్వర చారి,చింతా కరుణాకర్,మడిపేద్ది వెంకటేష్, అంగన్వాడీ టీచర్ సరోజ తదితరులు పాల్గొన్నారు.



# బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేయండి

### - అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశం



**కరీంనగర్, తిమ్మాపూర్ సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై అన్ని మండలాల ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..... బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా బతుకమ్మలు ఆడే చోట బారీ దీపాలు ఏర్పాటు చేసి, వర్షాలకు రోడ్లపై గుంతలను వెంటనే పూడ్చించి నీరు నిల్వకుండా నిమజ్జన ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బతుకమ్మల నిమజ్జనంలో ఎలాంటి అపశ్రుతులు దొర్లకుండా చెరువులు, కుంటల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు.మహిళల భద్రతకు పోలీసు అధికారులు తగిన బందోబస్తు చర్యలు తీసుకుని ప్రజల్లో అవగాహనకై గ్రామాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను ఎమ్మెల్యేకు, అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యలు అధికారులకు చేరేలా వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు.జిల్లా సహకార అధికారి నర్సింహాచార్యులు, ఎంపిడిఓలు వి. వరలక్ష్మి, కె. ప్రవీణ్,వై.శశికళ, తహసీల్దార్లు కె.విజయ్ కుమార్, కె.శ్రీనివాస్ రెడ్డి, పి.చంద్రశేఖర్, పంచాయతీ రాజ్ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ ఎస్ మంజుల భార్గవి, ఏఈఈలు ఎ.రాజేశ్, కె.వెంకన్న,ఎ.మౌనిక, ఇరిగేషన్ ఏఈఈలు ఎండీ ఆస్మా, వి.గంగాధర్ రావు,ఈ.రాజ్ కుమార్, ఏఈ కార్తీక్, మిషన్ భగీరథ ఏఈ రమేశ్, ఎఈఈ ఎం.విలాస్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్,ఎస్ఐలు కదిరె.శ్రీకాంత్ గౌడ్, కె.స్వాతి, జి.నరేందర్ రెడ్డి, బి.సౌమ్య, వ్యవసాయ అధికారులు, వెటర్నరీ అధికారులు, ప్రత్యేక అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పెండింగ్ భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**డిస్ట్రిబ్యూషన్ కాలువ భూ సర్వే పనులు పూర్తి చేయాలి**
**సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతి, పెండింగ్ భూ సేకరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు త్వరితగతిన పూర్తికి పెండింగ్ భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీతారామ ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నీటిపారుదల శాఖ ఎస్ఈ పూర్తి స్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే ముఖ్యమైన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు భూ సేకరణ, అటవీ సమస్యల వల్ల వేగంగా జరగడం లేదని, పనులు వేగవంతం చేయాలని, సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఆలస్యం కావడానికి గల ముఖ్యమైన కారణాలపై ఫోకస్ పెట్టి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణకు సంబంధించి చెల్లింపులు డిప్యూటీ సీఎం, మంత్రివర్యుల సహకారంతో సకాలంలో పూర్తి చేస్తామని అన్నారు. యాతాలకుంట ద్వారా జనవరి నాటికి నీరు విడుదల చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, దీనికి సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. యాతాలకుంట వద్ద పనులు పూర్తి చేస్తే సత్తుపల్లి నియోజక వర్గానికి గోదావరి జలాలు చేరతాయని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి ఖమ్మం జిల్లా నుంచి 507 ఎకరాల అటవీ భూమి బదులుగా ప్రత్యామ్నాయ భూముల కేటాయింపు చేపట్టాలని, ప్యాకేజి 13 పరిధిలో చేపట్టనున్న 10 కిలోమీటర్ల కాలువ నిర్మాణానికి అవసరమైన 167 ఎకరాల పట్టా భూముల అవార్డు పాస్ చేసి నెల రోజుల లోపు భూ బదలాయింపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్యాకేజి 14 పరిధిలో పబ్లిక్ నోటిఫికేషన్ దశలో ఉన్నవాటికి 3 నెలల్లో అవార్డు పాస్ చేయాలని, 6 ఎకరాల భూ సేకరణ వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు. ప్యాకేజి 16 పెండింగ్ భూ సేకరణ 7 రోజుల్లో పూర్తి కావాలని, యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం సంబంధించి ఖమ్మం జిల్లాలో డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రతిపాదనలు ఫైనల్ చేయాలని అన్నారు. డిస్ట్రిబ్యూటర్ కాల్వల భూ సేకరణ సర్వే పనుల నిమిత్తం సర్వేయర్లను డిప్యూటేషన్ పై తీసుకొని రావాలని, అదనపు బృందాలు ఏర్పాటు చేసి సర్వే వేగంగా 20 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన పనుల పురోగతిని ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి రివ్యూ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లు , నీటిపారుదల శాఖ అధికారులు, ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలి






**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**
**26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల తనిఖీ కోసం 4 బృందాలు ఏర్పాటు**
**ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై సమీక్షించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

సెప్టెంబర్ 26 లోగా ఖమ్మం జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసి రిపోర్ట్ సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 26 ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులను తనిఖీ చేసేందుకు డిసిపిఓ, డివైఎస్ఓ, డి.డబ్ల్యూ.ఓ, ఏడి అగ్రికల్చర్ ఆధ్వర్యంలో 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో వైద్య శాఖకు సంబంధించిన ప్రోగ్రాం అధికారులు, సినియర్ అసిస్టెంట్, ఇతర వైద్య సిబ్బంది ఉంటారని అన్నారు. ప్రతి ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రి భవన ప్లాన్, ఆక్యుపెన్సి సర్టిఫికేట్, ట్రేడ్ లైసెన్స్, ఫైర్ శాఖ ఎన్.ఓ.సి., బ్లడ్ బ్యాంక్ లైసెన్సు, ఆసుపత్రి భవనం ఎత్తు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సర్టిఫికేట్, బయో మెడికల్ వేస్టేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఎపిఎంసిఈ, ఫార్మసీ లైసెన్సు, అంబులెన్స్ ఫిట్నెస్ రిజిస్ట్రేషన్, పిసిపిఎన్.డి.టి యాక్ట్ రిజిస్ట్రేషన్ వంటి అన్ని పత్రాలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో ఉన్న ఇన్ ఫ్రా, ఎక్విప్మెంట్, స్టాఫ్ వివరాలు, రాత్రిపూట వైద్యులు అందుబాటులో ఉంటున్నారా, డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది వంటి అన్ని అంశాలను పరిశీలించాలని అన్నారు. ఆసుపత్రి స్పెషాలిటీ కోడ్ ప్రకారం ఎక్విప్మెంట్ ఉందో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను పూర్తి స్థాయిలో క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అవసరమైన అన్ని రకాల డాక్యుమెంట్ లను ముందే తయారు చేసుకుని తీసుకొని రావాలని అన్నారు. ఆసుపతులను తనిఖీ చేసి సమగ్ర వివరాలు పరిశీలించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రికి సంబంధించి తనిఖీ సమయంలో గుర్తించిన మేజర్, మైనర్ పొరపాట్లు సంబంధించి సంపూర్ణ వివరాలు రిపోర్ట్ లో ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి, డి.వై.ఎస్.ఓ. సునీల్ రెడ్డి, డి.డబ్ల్యూ.ఓ. కె. రాంగోపాల్ రెడ్డి, సిడిపిఓ విష్ణువందన, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ం

# అధికారులతో పోలీస్ కమీషనర్ సమీక్ష సమావేశం

**ఖమ్మం సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్)**

శిక్షల శాతం మరింత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలతో కేసుల దర్యాప్తు చేపట్టాలని పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు. శుక్రవారం ముదిగొండ, బోనకల్, చింతకాని పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజల్లో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కు ప్రాధన్యత ఇవ్వాలని అన్నారు. నేరాల నియంత్రణ, కేసు దర్యాప్తులు, ప్రజా భద్రత కోసం అమలు చేస్తున్న ప్రత్యేక చర్యలకు సంబంధించిన కీలక అంశాలపై ప్రతేక దృష్టి సారించాలన్నారు.

అక్రమ రవాణా, దందాలు, అసాంఘిక కార్యకాలాపాలపై కఠినంగా వ్యవహారించాలని చాందినీ చౌదరి ఆదేశించారు. నేరాల నియంత్రణలో మరింత చిత్తశుద్ధితో పనిచేస్తూ ప్రజల మనసులు చూరగొనాలన్నారు. ప్రజలకు ధైర్యం కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను అనుసరించాలంటూ దాని ప్రాధాన్యాన్ని వివరించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు డివిజన్ పోలీస్ అధికారులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లను క్రమం తప్పకుండా సందర్శించి, పనితీరును సమీక్షించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలను రూపొందించాలని, అదేవిధంగా, నేర పరిశోధనలు, అరెస్టులలో సహాయపడే సిసిటివి కెమెరాలతో సహా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాల ధోరణిని ఎదుర్కోవడానికి, అవగాహన, నివారణను పటిష్టమైన సాంకేతిక చర్యలను అమలు చేయాలని అధికారులను కోరారు.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, పెట్రోలింగ్‌ను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాల వ్యసనం, నేర కార్యకలాపాలకు బలైపోకుండా నిరోధించడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో ప్రశాంత వాతావరణం ఉండేలా సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు ముందస్తు, సమాచారం, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రజా భద్రతను పెంపొందించే ప్రయత్నంలో, చోరీ కేసుల్లో నిందుతులను అరెస్టు చేయడం, అలవాటు పడిన నేరస్థులను ట్రాక్ చేయడం, పునరావృతం కాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు అందించే యూరియా పంపిణి సమయంలో సమస్యలు తల్లెత్తకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో సిసిఆర్బి ఇన్స్ స్పెక్టర్ స్వామి, మురళి, ఎస్సై లు పాలొన్నారు.

# విత్తన సాగును పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం




**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)**

ఓదెల మండలంలోని పొత్కపల్లి శానగొండ గ్రామాల్లో శుక్రవారం నాణ్యమైన విత్తన సాగును యువ శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ రైతులకు వరి, పెసర విత్తనాలను పంపిణీ చేశారు. నాణ్యమైన విత్తనాల సాగుతో రైతుకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు హరికృష్ణ వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# రాష్టస్థాయి కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థినిల ఎంపిక




**కరీంనగర్/ చిగురుమామిడి /(అక్షరం న్యూస్)**

చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పీ వర్ష శ్రీ, జీ శివమణి రాష్ట్రస్థాయి లో సబ్ జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ తెలిపారు.ఈ నెల సెప్టెంబర్ 25 నుంచి 28 వరకు నిర్వహించే 35వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో ఆ విద్యార్థుల పాల్గొంటారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థినిలు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కరీంనగర్ /చిగురుమామిడి /అక్షరం న్యూస్**

రైతులు ఉచిత పశువైద శిబిరాలను లను సద్విని చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి లింగారెడ్డి అన్నారు.శుక్రవారం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని కరీంనగర్ డెయిరీ ఆవరణంలో పాడి పశువుల ఉచిత గర్భకోశ వ్యాధుల నివారణ క్యాంపును నిర్వహించారు.గ్రామీణ అభివృద్ధికి ముఖ్య కారణమైన పాడి పరిశ్రమను రైతులు మరింత అభివృద్ధి చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని వారు పిలుపునిచ్చారు.ఇందులో భాగంగా 78ఆవులకు, గేదెలకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి తగు వైద్యాన్ని అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎడి డాక్టర్ వినోద్ కుమార్,చిగురుమామిడి పశు వైద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి,ఇందుర్తి పశు వైద్యాధికారి సాంబరావు, పశు వైద్య సిబ్బంది వేణుగోపాల్ రెడ్డి, సత్యం,శ్రీనివాస్,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసీ రామగుండం కు "సీఐఐ ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషెన్సీ ప్లాంట్ అవార్డు-2025




**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసీ రామగుండం మరో ప్రతిష్టాత్మకమైన గుర్తింపు సాధించింది. శుక్రవారం హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో "సీఐఐ ఎక్సలెంట్ ఎనర్జీ ఎఫిషెన్సీ ప్లాంట్ అవార్డు%-%2025"ను అందుకుంది.ఇది రామగుండం ప్లాంట్ ఐదవసారి ఈ అవార్డు సాధించింది. శక్తి సామర్థ్యం, పర్యావరణ పరిరక్షణ, విశ్వసనీయ కార్యకలాపాల్లో ఎన్టిపిసీ రామగుండం స్థిరమైన నాయకత్వాన్ని మరోసారి నిరూపించింది.ఈ అవార్డును ఎన్టిపిసీ రామగుండం తరఫున ఎం. వంశీ కృష్ణ, జి. సతీష్, సచిన్ బైవార్ స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ హెడ్ బృందాన్ని అభినందిస్తూ, కొత్త ఆవిష్కరణలు, స్థిరమైన పద్ధతుల దిశగా ప్లాంట్ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎన్టిపిసీ రామగుండం శక్తి సామర్థ్యంలో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ పచ్చటి భవిష్యత్తు నిర్మాణంలో విశేషంగా భాగస్వామ్యం అవుతుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

# పత్తి పంట అమ్ముకోవడానికి రైతులు కాపాస్ కిసాన్ చేసుకోవాలి ఏవో

**ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)**

రైతు సోదరులు తను పండించిన పచ్చి పంట కనీస మద్దతు ధర పత్తి అమ్మడానికి మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని పాపాస్ కిసాన్ పత్తి పంట మద్దతు ధర కు అమ్ముకోవడానికి రైతు సోదరులు "కాపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేసుకోనీ రిజిస్ట్రేషన్ ఓటిపి ద్వారా చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. మరింత సమాచారం కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి అని కోరారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి..





**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 19 అక్షరం ప్రతినిధి**

విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని కార్పొరేటర్ తెలిపారు. శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవంను పురస్కరించుకుని రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ వెంకటయ్య పాల్గొన్నారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐడి కార్డులను పంపిణీ చేసిన అనంతరం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారోత్సవంలో ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి షీల్డ్ బహుకరించిన కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ఉపాధ్యాయుల నిస్వార్థ సేవలను ప్రశంసిస్తూ, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకపాత్ర అని తెలియజేసారు. తెలంగాణ నినాదాన్ని ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్ళింది టీచర్లని గుర్తు చేశారు. తెలంగాణ సమాన జీవన ప్రయాణానికి దిశానిర్దేశం చేసి గురువులు సమాజ నిర్మాణానికి సిల్పులని అన్నారు. మీ ప్రేరణాత్మక సేవ దృక్పథం ప్రజల పట్ల చూపుతున్న కృతనిశ్చయం, గురువుల త్యాగమయమైన ఆత్మను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురుపూజోత్సవం రోజున ప్రతి గురువుకి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. పూర్వ విద్యార్థి అయినా కార్పొరేటర్ ఉపాధ్యాయుల పట్ల తన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదివిన చదువుకుని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు మాజీ కౌన్సిలర్లు సోమదాస్, వీరేశం గౌడ్, కే రాంచందర్, శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పీ.ఆర్.టీ.యూ టీ.ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, అధ్యక్షులు రాఘవేందర్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బలవంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తాజ్ బాబు బసవలింగం, వసుంధర, శైలజ, పి.ఆర్.టి.యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హనుమంతు, రవీందర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాల్రెడ్డి, కర్ణ, పీ.ఈ.టీ టీచర్ కేశవరెడ్డి, వీరేశం, ఎంపీపీఎస్ గోపినగర్ హెచ్ఎం శివరాజ్, ఎంపీపీఎస్ సురభి కాలనీ హెచ్ఎం పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ కవిత, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ విద్యార్థుల ముందస్తు బతుకమ్మ సంబరాలు

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు తీరొక్క రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ చిన్నారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, ఆటలతో మురిసిపోయారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కరెస్పాండెంట్ రజనీ దేవి దంపతులు పాల్గొని బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. "బతుకమ్మ తెలంగాణ ఆత్మ, ప్రకృతి సోయగాల ప్రతీక. చిన్నారులు పండుగల సారాన్ని తెలుసుకోవడం, ఆనందంతో పాటుగా సంప్రదాయాలను నేర్చుకోవడం ఎంతో ముఖ్యమనీ, పిల్లలకు ఆటల రూపంలోనే సంప్రదాయాలు, విలువలు నేర్పించడం ప్రధాన లక్ష్యమని అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయినీలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సంతోషాన్ని పంచుకున్నారు పూల సోయగాలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.




బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ "ప్రతి పండుగను ఇలాగే సాంప్రదాయబద్ధంగా పిల్లలతో కలిసి జరుపుకోవడం గాయత్రి విద్యానికేతన్ ప్రత్యేకత" అని తెలిపి, విద్యార్థుల్లో పండగల పట్ల అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యానికేతన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు

# సేవా భావం పెంచుకుంటూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

## – ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

ఎన్ఎస్ఎస్ శిబిరాల నిర్వహణతో వాలంటీర్లుగా పాల్గొంటున్న వారంతా చదువుతో పాటు సేవాభావాన్ని పెంపొందించుకుంటూ నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని పెద్దపల్లి ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి మండలంలోని హన్మంతునిపేటలో ప్రభుత్వ బాలుర కళాశాల, గౌరెడ్డిపేటలో ప్రభుత్వ బాలికల కళాశాల ఆద్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరంలో ఎంపీడీవో, ఎంపీవోలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాలతో విద్యార్థుల్లో సేవా భావం పెరుగుతుందని తద్వారా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుంచే సేవతో కూడిన నాయకులుగా పంచాయతీ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపీవో ఎండీ ఫయాజ్ అలీ, ఉపాధ్యాయులు భారతి, కోటేశ్వర్ రావు, పంచాయతీ కార్యదర్శిలు అశోక్, తిరుపతి, జీపీవో అంజలి, ప్రోగ్రామ్ ఆఫీసర్ నరహరి, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ సదయ్య , శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సుధీర్, నాయకులు తిరుపతిరావు, శ్రీనివాస్ గౌడ్, సుజాత పాల్గొన్నారు



# రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలి

## .. క్రీడాకారులను అభినందించిన ఏఎస్ఐ నీలిమ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించాలని క్రీడాకారులను కాల్వ శ్రీరాంపూర్ మండల ఏఎస్ఐ నీలిమ అభినందించారు మండలంలోని క్రిసెంట్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు నలుగురు ఇటీవల జరిగిన ఎస్జిఎఫ్ క్రీడా పోటీలలో సుమారు 200 మంది జోనల్ స్థాయి విద్యార్థులు పాల్గొనగా వారితో పోటీపడి 200 మీటర్ల పరుగు పందెంలో కే పల్లవి, 100 మీటర్లలో జే రుతిక, లాంగ్ జంప్లో లాస్య, డిస్కస్త్రులో కృష్ణప్రియ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగినది. ఈ సందర్భంగా ఏఎస్ఐ నీలిమ క్రీడాకారులను అభినందించి రానున్న రోజులలో మరిన్ని విజయాలు సాధించి మీరు చదువుతున్నటువంటి పాఠశాలకు, పెంచి పోషిస్తున్నటువంటి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఆయాజ్, సీఈవో సయ్య ద్, ప్రిన్సిపాల్ జమీరుద్దీన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసన

## ఏఐటీయూసి నాయకులు ఆధ్వర్యంలో ధర్నా




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

సింగరేణి యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సంస్థకు వచ్చిన లాభాలను నేటి వరకు యాజమాన్యం లాభాలను కుట్ర పూరితంగా ప్రకటించకపోవడం నిరసిస్తూ శుక్రవారం ర ఆర్జీ 3 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ మహా ధర్నా ముఖ్య ఉద్దేశం సిఅండ్ఎండీ డైరెక్టర్ స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో ఒప్పందం కుదుర్చుకున్న అగ్రిమెంట్లను వెంటనే సర్క్యులర్ జారీ చేయాలి వారు తెలిపారు.2024-2024 సంవత్సరానికి సంబంధించిన నికర లాభాలను వెంటనే ప్రకటించి దానిలో 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వై వి రావు , సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచంద్ర , బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి , బ్రాంచ్ సెక్రటరీ ఎం ర్ సి రెడ్డి , అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డీటీ రావు , బ్రాంచ్ కార్యవర్గం అన్ని గనుల మరియు అన్ని డిపార్ట్మెంట్ల ఫిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, షిఫ్ట్ సెక్రటరీలు, సేఫ్టీ వర్క్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ, క్యాంటీన్ కమిటీ మెంబర్స్. నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కళాకారులకు టీ షర్ట్ ల పంపిణీ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపెల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

మండలంలోని పెగడపల్లి గ్రామంలో శుక్రవారం డబ్బు కళాకారులకు గోపగోని లక్ష్మీ- బుచ్చి లింగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు గోపగోని రాజయ్య, గోపగోని శంకర్, గోపగోని సారయ్య గౌడ్, గోపగోని పరుశరాములు గౌడ్ లు వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం డప్పు కళాకారులకు టీ షర్ట్స్ తో పాటు దుస్తులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నామని దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా డప్పు కళాకారులకు దుస్తులు అందించామని మా తల్లిదండ్రులు ఎక్కడ ఉన్న వాళ్ళ ఆత్మ శాంతి చేకూరాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆర్ఎల్డీ సుజాత రమేష్, నక్కల కొమురయ్య, పింగిలి మల్లారెడ్డి, పొలసాని సునీల్ రావు, కూస సతీష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా మద్దుల

**కరీంనగర్/వీణవంక/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:**

వీణవంక మండలం లక్ష్మక్క పల్లి గ్రామ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుకు వస్తూ ప్రజాసేవలో గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మద్దుల ప్రశాంత్ పటేల్ ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.ఇటీవల మృతి చెందిన దాసారపు నర్సయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని మద్దుల ప్రశాంత్ పటేల్ మృతుడి కుటుంబానికి అందజేశారు. నీకు ఎలాంటి అవసరమొచ్చిన మీ కుటుంబానికి అండగా ఉంటానని ప్రశాంత్ పటేల్ మృతుడి కుటుంబాన్ని పమర్శించి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరపు ప్రభుదాస్ , మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్ , దోమకొండ రవి, ఇసాక్ ,లింగాల నారాయణరెడ్డి ,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# విద్యోదయ విద్యాసంస్థ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు





**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:**

జమ్మికుంట పట్టణంలోని విద్యోదయ విద్యాసంస్థల హాస్టల్ ఆవరణంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్, ఏ బూసి ఆర్యన్ కౌశిక్, పాఠశాల డైరెక్టర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఆర్యన్ కౌశిక్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పువ్వులను పూజించే అతి పెద్ద పండగ బతుకమ్మ అని అన్నారు. గ్రామాల్లో బతుకమ్మ పండుగ వచ్చింది అంటే పిల్లలు , మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి మహిళలందరూ ఒక చోటికి చేరుకొని ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. చిన్న బతుకమ్మతో మొదలుకొని పెద్ద బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) వరకు వివిధ దేవతలతో పోలుస్తూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండగ బతుకమ్మ అని అన్నారు. ముందస్తు బతుకమ్మ ఏర్పాట్ల సందర్భంగా పాఠశా పాఠశాల హాస్టల్ ఆవరణంలో వివిధ పూలతో సద్దుల బతుకమ్మను అలంకరించి సాంప్రదాయ దుస్తులతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉత్సాహంగా నిర్వహించారు.



# ఉపాధ్యాయునికి పదవి విరమణ శుభాకాంక్షలు

**పెద్దపల్లి రూరల్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్ద బొంకూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా బోధించి నేడు పదవి విరమణ పొందుతున్న కోడం వెంకటరాములును శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మిట్టపల్లి శ్రీనివాస్ హెచ్ యం రామగిరి సుదర్శనం కలవేన రవి, బొంగాని వెంకటేష్, ఎనగందుల శ్రీనివాస్, తొటపల్లి సంపత్, రాకేష్ తదితరులు సన్మానం చేయడం జరిగింది

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ

## మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి ట్రినిటీ డిఎడ్ బిఎడ్ కళాశాలలో అలరించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని మాజీ మున్సిపల్ చైర్మన్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్ బి.ఎడ్ కళాశాలలో శుక్రవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థినిలతో బతుకమ్మను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో దరువు వేశారు ఈ సందర్భంగా దాసరి మమతారెడ్డి మాట్లాడుతూ మన అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి మన సంస్కృతికి వారధి అయినటువంటి బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగలలో అతిపెద్ద పండుగ అని కొనియాడారు ఇలాంటి పండుగను వేరే ప్రాంతీయులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను ఇందులో ఇందులో నిర్వ ఇస్తున్నారని అది సరికాదని మన సంస్కృతిని ముందుకు తీసుకెళ్లాలని కాపాడుకోవాలని దాండియా నృత్యాలు ప్రధానం కాదని పేర్కొన్నారు.. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ పారె నీటి ప్రవాహం లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి రజని జయపాల్ దిలీప్ శర్మ హరి మధుకర్ పి తిరుపతి రమేష్ అనురాధ సుజాత శారద తదితరులు పాల్గొన్నారు

# చెరువు కట్టపై పేరుకుపోయిన గడ్డి, ప్లాస్టిక్ ను తొలగించిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది..



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:**

జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలోగత రెండు రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు, ప్రజలకు అవగాహన, మున్సిపల్ కార్యాలయం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం, చెత్తను తొలగింపు కార్యక్రమం నిర్వహించగా మూడో రోజు శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆదేశాల మేరకు పట్టణంలోని నాయిని చెరువు కట్టపై ప్లాస్టిక్, గడ్డిని తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి మాట్లాడుతూ నేను స్వచ్ఛత వైపు అంటూ నాయిని చెరువు ప్రాంతంలో ప్లాస్టిక్ తొలగించామని, గడ్డిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజలు, యువకులు చుట్టూ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ స్వచ్ఛత వైపు అడుగులు వేసే సమయం ఇది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ , శ్రీనివాస్, జునియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ అనిల్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు మహేష్, సదానందం, జూనియర్ అసిస్టెంట్ మధుసూదన్ తో పాటు బిల్ కలెక్టర్లు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికులకు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆందోళన చేసిన కార్మికులు



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:**

దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ జమ్మికుంట బ్రాంచ్ ఆధ్వర్యంలో రైల్వే కార్మికులు ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని ఆందోళన నిర్వహించారు .ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ బ్రాంచ్ చైర్మన్ ఉప్పుల .రాజయ్య మాట్లాడుతూ రైల్వేలో కనీస వేతనాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే 8వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2026 జనవరి నుండి వేతన పే కమిషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బి. శ్రీనివాస్ మరియు అసిస్టెంట్ సెక్రటరీ బీసముండయ్య, ఈ. రమేష్ యూత్ కన్వీనర్ పి. కుమారస్వామి, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**

**ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-19 అక్షరం న్యూస్**

పెద్దపెల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులతో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐ డిసి ఈ ఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సదరం క్యాంప్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూ.డి.ఐ.డి కార్డులో జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-19 అక్షరం న్యూస్**

గోదావరిఖని ఆసుపత్రి నందు సదరన్ క్యాంప్ నిర్వహణకు కట్టడితమైన ఏర్పాట్లు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి యూ.డి.ఐ.డి కార్డు ల జారీకు సదరన్ క్యాంపుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, క్యాంపు నిర్వహణ వివరాలను కలెక్టర్ అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి దివ్యాంగులకు అవసరమైన సదరన్ సర్టిఫికెట్, యూ.డి.ఐ.డి కార్డు జారీ అంశంలో ఆలస్యం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు తెలిపారు. క్యాంపుల సందర్భంగా ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దివ్యాంగుల అంగవైకల్య శాతం నిర్ధారణ పక్కాగా ఉండాలని అన్నారు. సదరన్ క్యాంపు నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన మేర వసతులు కల్పించాలని, క్యాంపు నిర్వహణ దివ్యాంగులు ఎదురు చూసేందుకు రూము, అవసరమైన కుర్చీలు, సమీపంలో దివ్యాంగులు వినియోగించేలా టాయిలెట్ ఇతర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని , జిజిహెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ రాజు, ఈడిఎం కవిత, ఏ .పి.యం.రమాదేవి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభ్యం

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**రీజనల్ టాస్క్ సెంటర్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-19 అక్షరం న్యూస్**

టాస్క్ సెంటర్ నందు నేడు ఏర్పాటు చేసిన జాబ్ మేళా నందు 27 మంది యువతకు ఉపాధి లభించిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం పెద్దపల్లి ఎంపీడీవో ఆవరణలో ఉన్న రీజనల్ టాస్క్ సెంటర్ ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సందర్శించారు. టాస్క్ సెంటర్లో జరుగుతున్న ఇంటర్వ్యూల ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు టెలీ పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ నందు కస్టమర్ సర్వీస్ అసోసియేషన్ కంటెంట్ మోడల్ అండ్ లిస్ట్ పోస్టుల భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహించామని అన్నారు.ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 117 మంది విద్యార్థులు హాజరు కాగా 27 మంది అభ్యర్థులను ఎంపిక చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. జాబ్ మేళా కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు,టాస్క్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలి

**... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పోక్సో యాక్ట్ పట్ల సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలి**

**పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-19 అక్షరం న్యూస్**

పోక్సో బాధితులకు అండగా యంత్రాంగం పని చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోక్సో యాక్ట్ , జువెనల్ జస్టిస్ యాక్ట్ పై పోలీస్ , సంక్షేమ శాఖ సంయుక్తంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి బాలికలపై లైంగిక దాడుల చేసే క్రూరులను అత్యంత కఠినంగా శిక్షిస్తూ వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పోక్సో యాక్ట్ ప్రవేశ పెట్టిందని అన్నారు. పోక్సో యాక్ట్ బాధితులకు బాసటగా పనిచేయాలని కోరారు.బాలికలు భయంతో లైంగిక దాడుల జరిగినప్పటికీ తల్లిదండ్రులకు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉంటారని, వారిలో ధైర్యం కల్పించి నిందితులకు శిక్ష పడేలా అధికార యంత్రాంగం పని చేయాలని అన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించాలని అన్నారు. బాలికలపై జరిగే లైంగిక దాడుల గురించి సమాచారం ఎవరైనా సెక్షన్ 19 ప్రకారం స్థానిక పోలీసులకు రిపోర్ట్ చేయవచ్చని తెలిపారు. చట్టం సంబంధించిన కేసు డాక్యుమెంట్ వివరాలు పిల్లలకు అర్థమయ్యే రీతిలో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. పోక్సో యాక్ట్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. లిఅనంతరం జిల్లా కలెక్టర్ మాదక ద్రవ్యాల వినియోగ నష్టాల పై ప్రచారం నిర్వహించేందుకు ఏర్పాటుచేసిన ఆటో వాహనాన్ని (కలెక్టరేట్ ప్రాంగణంలో) జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. కరుణాకర్,జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, ఏ.సి.పి. కృష్ణ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి

**.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి -స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ**

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్-19 అక్షరం న్యూస్‌బీ**

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీలి తో కలిసి ఈ వీసి లో పాల్గోన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూలి ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఓటర్ల జాబితా ను, 2025 %జశీవతీం% జాబితా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్. 2002, ప్రస్తుత ఓటరు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిపోర్టు తయారు చేయాలని, ఎస్.ఐ.ఆర్ సంబంధించి డెస్క్ వరకు సెప్టెంబర్ 24 నాటికి పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా ప్రస్తుత




ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలలో పుట్టిన సంవత్సరం 1987 నుంచి 2004 మధ్యలో ఉంటే కేటగిరి సి,2004 తర్వాత ఉంటే కేటగిరి డీ కింద పరిగణించడం జరుగుతుందని అన్నారు.ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో %జు=ా% అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఈ విభాగం విజయ్, పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు ...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఆదర్శ పాఠశాలలు, కేజిబీవీ పని తీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్-19 అక్షరం న్యూస్**

విద్యార్థులకు మెరుగైన బోధన అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదర్శ పాఠశాలలు, కేజిబీవీ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎఫ్.ఆర్.ఎస్, పాఠశాలలో వసతుల కల్పన, అకాడమిక్ ప్రోగ్రెస్ పై వివరాలు తెలుసుకుని కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జిల్లాలోని ఆదర్శ పాఠశాలలు, కేజిబీవీ లలో ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు నమోదు చేయాలని, ప్రతి రోజూ కనీసం 90 శాతం మేరకు విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు గైర్హాజరయ్యే విద్యార్థులను రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు.ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతుల కల్పనకు



ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మంచి విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అకాడమిక్స్ పరంగా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని అన్నారుఈ సమావేశంలో డీఈవో మాధవి, జి.ఈ.సి.ఓ.కవిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా కోలల పంపిణీ

## ...శివ ప్రసాద్‌ను అభినందించిన కోలాట బృంద మహిళలు..

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్:**

మండలంలోని గంగారం గ్రామంలోని కోలాటం బృందాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి మాతృపితృలు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరకి కోలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహిళలు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ,యాదవ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ముస్కే రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుకర్, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, రానవేన రామస్వామి,కూస సతీష్, ఎండి రహీం



ఖాన్, నోముల కిరణ్,జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, చీర్లంచ రమేష్, గుడ్ల నరేష్, ముస్కే చెర్ల రవి,బండారి సంపత్, గుడ్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, పెంట రాజయ్య, నోముల కనకయ్య, రానవేణ వెంకట రాజ్యం, ముస్కే కుమార్, గొడుగు రాజ్ కుమార్, గొడుగు సతీష్, ఈర్ల హరీష్, గొడుగు మధునయ్య , చీర పోషాలు,అధిక సంఖ్యలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# టి హబ్ డయాగ్నొస్టిక్స్ కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్యాధికారి

**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 19 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా హెడ్ క్వార్టర్స్ యందు గల టి - హబ్ డయాగ్నొస్టిక్స్ కేంద్రంను జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వి. వాణిశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో టి-హబ్ డయాగ్నొస్టిక్స్ కేంద్రం ప్రారంభం అయిన నాటి నుండి నేటి వరకు నిరంతరాయంగా కొనసాగుతున్నది అని అన్నారు. గత పక్షం రోజులు గా పెద్దపల్లి లో టి-హబ్ పనిచేయడం లేదు అని ఒక దినపత్రికలో తప్పుడు సమాచారం వలన పొరపాటుగా ప్రచురితం అయ్యింది అని అన్నారు. అందుకే ఈ రోజు టి-హబ్ ను సందర్శించడం జరిగింది అని అన్నారు టి-హబ్ పనిచేస్తుంది కావున ఈ సౌకర్యాన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలు అవసరమైన ప్రజలు వినియోగించాలి అని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని 18 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మంథని, సుల్తానాబాద్ కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం మరియు జిల్లా



ఆసుపత్రి, పెద్దపల్లి నుండి రక్త పరీక్షలు సేకరించి టి-హబ్ కు నిర్ధారణ పరీక్షలకు పంపిస్తారు. టి-హబ్ యందు 56 రకాల నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుంది అని అన్నారు. టి-హబ్ జిల్లా కేంద్రంలో ఉండడమే కాకుండా శాంపిల్స్ లు పంపే ప్రతి ఆరోగ్య ఫెసిలిటీ కి సమీప దూరం 30 కి. మి లోపులో ఉండడం వల్ల రక్త పరీక్షల శాంపిల్స్ టి-హబ్ కు చేరిన వెంటనే టెస్ట్ నిర్వహించి పరీక్షల ఫలితాల నివేదికను అదే రోజు సాయంత్రం వరకు రోగి చరవాణికి అందించడం జరుగుతుంది అని అన్నారు. ఈ నెలలో 7444 రోగుల నుండి 24414 రక్త పరీక్షలు చేయడం జరిగింది అని అన్నారు

# ఎన్టిపిసి విశ్వభారతిలో హనుమాన్ అకాడ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రాచీన యుద్ధకళలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం ఎన్టిపిసి స్థానిక విశ్వభారతి పాఠశాలలో శ్రీ హనుమాన్ అకాడ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీర్తిశేషులు కంది రాజయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు కంది నాగరాజు దసరా ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఉచితంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడ శిక్షణ ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా కంది నాగరాజును కంది చంద్రయ్యను ప్రత్యేకంగా అభినందించారు. విశ్వ భారతి స్కూల్ లో ప్రతిరోజు సాయంత్రం అకాడ ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాస్టర్ కంది నాగరాజు తెలిపారు/ ఈ కార్యక్రమంలో విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్, తిరుపతి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి, ఆసిఫ్ పాషా, మడిపల్లి మల్లేష్, ముస్తఫా,ముచ్చ కుర్తి రమేష్, బొడిగే భరత్ గౌడ్, మరియు శ్రీకాంత్, సాయిరాం, కీర్తన్, తదితరులు పాల్గొన్నారు. విజయదశమి దసరా ఉత్సవాలలో ఈ యొక్క అకాడ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులకు సన్మానం చేసిన పొనగంటి రవికుమార్ (పిజెఆర్)



**కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:**

జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ లైన ఏబూషి శ్రీనివాస్, ఏభూషి సతీష్ కుమార్, ఉడుగుల సంపత్ లకు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపిక చేసి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకుగాను పొనగంటి రవికుమార్ (పి జె ఆర్) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మట్టిలో పుట్టి మట్టిలో పెరిగి ఉన్నత శిఖరాలకు ఎదిగి ఎంతో మంది విద్యార్థులకు,విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత శిఖరాలకు వెళ్లే దిశగా శిక్షణ అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లను మన గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు అందుకోవడం మన గ్రామానికి ఎంతో గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కడెం జనార్ధన్, ,ఏభూషి కౌశిక్, ఆకుల రాజేందర్, కొలకానిరాజు,సందా మహేందర్,పొన్నగంటి సందీప్,పంతటి అరవింద్, ఆకుల పోచయ్య, మహేందర్,పొనగంటి సతీష్, రాజు,సీరియల విజయ్,ఏభూషి అజయ్,శెట్టి రాజు, పొనగంటి ప్రభాకర్,పొనగంటి శంకర్,సతీష్, సంపత్, స్వామి,ఉదయ్ భాస్కర్, సంపత్, అరుణ్,గణేష్, ఆకుల రాజు, భారీ సంఖ్యలో కుల బాంధవులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి రాజీనామా చేయాలి..

**- బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), సెప్టెంబరు 19:**

స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే పదవికి కడియం శ్రీహరి వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో కడియం శ్రీహరి నీ రాజీనామా ఎప్పుడు... అని ముద్రించిన పోస్టర్లను చేత పట్టుకొని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్చార్జి వై.కుమార్ గౌడ్, ముసిపట్ల విజయ్. గూడ కిరణ్ కుమార్, ఇమ్మడిశెట్టి రఘురాం, దుబ్బాక్ హరీష్, ముప్పిడి సాంబ, కోళ్ల శ్రీనివాస్, ఎడ్ల బాలరాజు, బాల్చే పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# కంచనపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)సెప్టెంబరు 19:**

మండలంలోని కంచనపల్లిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కు సంబందించిన రూ.20 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలలో నిర్మించే సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పర్శ సిద్దేశ్, నాయకులు వల్లాల పురుషోత్తం. లోనే రవిందర్, రంగోజు ఈశ్వరయ్య, వడ్డేపల్లి జానీ, కడుదుల హరినాథ్, కేమిడి రాజు, వంగ రవి, రాజేందర్. అంజయ్య, జోజిరెడ్డి, నరసింహా, బాల్ రెడ్డి, సంపత్, రమేష్, కొలిపాక మహేష్, సందీప్, కందుకూరి నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# బిజినెస్

## మూడో రోజూ లాభాలే..

### 19,550 ఎగువకు నిఫ్టీ




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడోరోజూ పరుగులు తీశాయి. ఉదయం కాస్త ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించాయి. కానీ, కాసేపటికే కోలుకొని సానుకూలంగా కదిలాయి. మధ్యలో కాస్త తడబడినప్పటికీ.. తిరిగి పుంజుకొని లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లను ఒకింత కట్టడి చేశాయి. ఉదయం సెన్సెక్స్ 65,671.60 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,831.70 వద్ద గరిష్ఠాన్ని.. 65,601.47 దగ్గర కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 152.12 పాయింట్ల లాభంతో 65,780.26 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,564.65 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,587.05- 19,525.75 మధ్య ట్రేడైంది. చివరకు 44.90 పాయింట్లు లాభపడి 19,573.70 దగ్గర ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 83.03 దగ్గర నిలిచింది. సెన్సెక్స్30 సూచీలో సన్‌ఫార్మా, టైటన్, ఐటీసీ, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, రిలయన్స్, కోటక్ మహీంద్రా షేర్లు లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, ఎస్‌బీఐ, ఎన్‌టీపీసీ, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎంఅండ్‌ఎం షేర్లు నష్టాల్లో స్థిరపడ్డాయి. మార్కెట్‌లోని ఇతర విషయాలు.. ప్రభుత్వరంగ సంస్థలైన ఐఆర్ఎఫ్‌సీ, ఎంఎంటీసీ షేర్లు గత మూడు రోజుల్లో 50 శాతానికి పైగా లాభపడ్డాయి. మంగళవారం కూడా ఆ జోరు కొనసాగింది. ఐఆర్ఎఫ్‌సీ 8.32 శాతం లాభంతో రూ.72.25 వద్ద ముగిసింది. ఎంఎంటీసీ 20 శాతం పెరిగి రూ.63 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకాయి. ఈరోజు మీడియా రంగ షేర్లు రాణించాయి. డిష్‌టీవీ, నజారా, నెట్‌వర్క్ 18 షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. సైయెంట్, సైయెంట్ డీఎల్ఎం షేర్లు ఈరోజు రాణించాయి. ఈ జంట షేర్లు 19 శాతానికి పైగా పెరిగి జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సైయెంట్ షేర్లు ఇప్పటి వరకు ఈ ఆర్థిక సంవత్సరంలో 140 శాతం వరకు పెరిగాయి. సైయెంట్ డీఎల్ఎం షేరు 179 శాతం పుంజుకున్నాయి. రూ.700 కోట్ల సమీకరణకు కంపెనీ బోర్డు ఆమోదం తెలిపిందని జుపిటర్ వేగన్స్ వెల్లడించింది. సంస్థ షేరు ఈరోజు 5 శాతం పెరిగి రూ.397.40 వద్ద స్థిరపడింది.


## ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమో.. తండ్రి ఆందోళన!



టెస్లా, ఎక్స్ (ట్విటర్) అధినేత, బిలియనీర్ ఎలాన్ మస్క్‌ను చంపేస్తారేమోనంటూ స్వయంగా ఆయన తండ్రి ఎరాల్ మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎలాన్ మస్క్ అమెరికా ప్రభుత్వ నిర్ణయాలను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తున్నారంటూ 'ది న్యూ యార్కర్' ప్రచురించిన ఓ కథనాన్ని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ది న్యూ యార్కర్ 'ఎలాన్ మస్క్ షాడో రూల్' పేరిట ఓ కథనాన్ని ప్రచురించింది. అంతరిక్షం, ఉక్రెయిన్, సామాజిక మాధ్యమాలు, విద్యుత్ వాహనాల వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై మస్క్ పెద్ద ఎత్తున ప్రభావం చూపుతున్నారని పేర్కొంది. ఉక్రెయిన్ యుద్ధంలో మస్క్ స్టార్‌లింక్ ఉపగ్రహ సేవలు ఎంత కీలకంగా వ్యవహరించాయో కూడా పత్రిక ఉటంకించింది. మరోవైపు 'విదేశాలతో మస్క్ సంబంధాలను పరిశీలించాల్సి ఉంది' అంటూ ట్విటర్ కొనుగోలు సమయంలో అధ్యక్షుడు బైడెన్ చేసిన వ్యాఖ్యలనూ న్యూ యార్కర్ ఈ సందర్భంగా గుర్తు చేసింది.

ఈ కథనాన్ని ఉద్దేశిస్తూ.. ఇది ఎలాన్ మస్క్‌పై దాడే అని ఎరాల్ 'ది సన్' మీడియాతో మాట్లాడుతూ ఎరాల్ అన్నారు. "షాడో ప్రభుత్వ" మద్దతుతోనే ఇది జరుగుతోందని ఆరోపించారు. "ఈ షాడో ప్రభుత్వమే ఎలాన్ మస్క్‌ను అంతం చేస్తుందని మీరు భయపడుతున్నారా?" అని అడిగిన ప్రశ్నకు ఆయన "అవును" అని సమాధానమివ్వడం గమనార్హం. ట్విటర్ కొనుగోలు విషయంలో మస్క్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. అలాగే ఈ సామాజిక మాధ్యమ వేదికపై విద్వేషపూరిత సందేశాలను అనుమతిస్తున్నారన్న ఆరోపణలూ ఎదుర్కొన్నారు. మరోవైపు ఉక్రెయిన్‌కు స్టార్‌లింక్ సేవలను అందించడంపై రష్యా స్పేస్ ఏజెన్సీ చీఫ్ దిమిత్రి రోగోజిన్.. మస్క్‌ను కొన్ని నెలల క్రితం బెదిరించిన విషయం తెలిసిందే. దీన్ని అప్పట్లో మస్క్ చాలా తేలిగ్గా తీసుకున్నారు. అయితే, కొన్ని నెలల తర్వాత రోగోజిన్‌ను రష్యా అధ్యక్షుడు పుతిన్ తొలగించడం గమనార్హం. మరోవైపు మస్క్ నిత్యం అంగరక్షకుల పర్యవేక్షణలో ఉంటున్నారని ఎక్స్ ఉద్యోగులు కొన్ని నెలల క్రితం ఓ ప్రధాన మీడియా సంస్థతో అన్నారు. బహుశా కంపెనీలో ఉద్యోగుల తొలగింపులు, కీలక మార్పుల నేపథ్యంలో ఆయనకు ఇది తప్పడం లేదోమోనని వారు అప్పట్లో వ్యాఖ్యానించారు.

## విండోస్ నుంచి ఇక వర్డ్‌ప్యాడ్ మాయం.. గుడ్‌బై చెప్పనున్న మైక్రోసాఫ్ట్!



కంప్యూటర్ వాడుతున్నవారందరికీ సుపరచితమైన వర్డ్‌ప్యాడ్ త్వరలో కనుమరుగు కానుంది. భవిష్యత్‌లో రాబోయే ఓఎస్ అప్‌డేట్‌లో దీన్ని మైక్రోసాఫ్ట్ తొలగించనుంది. ఈ మేరకు మైక్రోసాఫ్ట్ అధికారికంగా తన సపోర్ట్ పేజీలో పేర్కొంది. రిచ్‌టెక్స్ట్ డాక్యుమెంట్స్ వాడాలనుకునేవారు ఇకపై మైక్రోసాఫ్ట్ వర్డ్ వినియోగించుకోవాలని సూచించింది. సాధారణ టెక్స్ట్ కోసం నోట్ ప్యాడ్ వినియోగించుకోవాలని అందులో పేర్కొంది. వర్డ్‌ప్యాడ్‌ను తొలుత 1995లో విడుదల చేసిన విండోస్ 95లో మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చింది. అప్పటి నుంచి ఉచితంగా అందుబాటులో ఉంటోంది. చివరిసారిగా విండోస్ 7లో వర్డ్‌ప్యాడ్ యూఐలో మార్పులు చేశారు. ఆ తర్వాతి నుంచి మైక్రోసాఫ్ట్ పూర్తిగా మైక్రోసాఫ్ట్ వర్డ్‌పైనే దృష్టి సారించింది. ఇప్పుడు ఏకంగా విండోస్ 12 నుంచి దాన్ని పూర్తిగా తొలగించాలని మైక్రోసాఫ్ట్ నిర్ణయించింది. భవిష్యత్‌లో ఎలాంటి అప్‌డేట్స్ ఉండవని స్పష్టంచేసింది. అదే సమయంలో నోట్‌ప్యాడ్‌లో ఆటో సేవ్, ఆటో రీస్టోర్ సదుపాయాలను మైక్రోసాఫ్ట్ తీసుకురానుంది. అయితే, సాధారణ టెక్స్ట్ రాసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ఒకవేళ ఏదైనా డాక్యుమెంట్‌ను రూపొందించాలంటే మాత్రం మైక్రోసాఫ్ట్ వర్డ్‌కు మళ్లాల్సిందే. విండోస్ 365 ప్యాకేజీలో భాగంగా ఇది లభిస్తోంది. దీనికి నెలవారీ, వార్షిక సబ్‌స్క్రిప్షన్ చెల్లించాల్సి ఉంటుంది. మరోవైపు విండోస్ 11కు కొనసాగింపుగా లేటెస్ట్ ఆపరేటింగ్ సిస్టమ్ విండోస్ 12ను వచ్చే ఏడాది తీసుకొచ్చేందుకు మైక్రోసాఫ్ట్ సన్నాహాలు చేస్తోంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## బరువు తగ్గాలనుకుంటున్నారా..? అయితే ఇలా చేయండి..!



పాలు, తేనె కలిపి తాగడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది. పాలలో ప్రోటీన్, తేనెలో సహజమైన చక్కెర ఉండటంతో ఇది ఆకలి నియంత్రణ చేస్తుంది. తేనెలో ఉన్న యాంటీ-ఆక్సిడెంట్లు కొవ్వును నియంత్రించి, శరీర బరువును తగ్గించేందుకు సహాయపడతాయి. రోజూ తేనె కలిపిన పాలు తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పాలు ఆరోగ్యకరమైనవి పైగా పోషకాలతో కూడా నిండి ఉంటుంది. అందుకే వైద్యులు అందరికీ రోజుకు ఒక కప్పు పాలు తాగాలని సూచిస్తారు. పిల్లల నుండి పెద్దవాళ్ల వరకు అందరికీ పాలు అవసరం. కొందరు సాధారణ పాలు తాగుతారు. మరికొందరు దానికి చక్కెర కలుపుతారు. కొంతమంది పాలలో పసుపు కలిపి తాగుతారు. అదే విధంగా పాలలో తేనె కలిపి తాగేవారు కూడా ఉన్నారు. పాలలో చక్కెరకు బదులుగా తేనె కలపడం ఆరోగ్యానికి మంచిది. దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడానికి ఎలా సహాయపడుతుంది..? పాలు ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. తేనె సహజ చక్కెరను అందించి తీపి పదార్థాల పట్ల ఉన్న ఆసక్తిని తగ్గిస్తుంది. తేనెలో ఉన్న ప్రత్యేక పదార్థాలు మెటాబాలిజాన్ని కొంచెం పెంచగలవని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. చక్కెర ఉన్న డ్రింక్స్ కు బదులుగా పాలు, తేనెను తీసుకోవడం వల్ల మొత్తం కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. ఆరోగ్య ప్రయోజనాలుమనం ఆరోగ్యంగా ఉండాలంటే మంచి రోగనిరోధక శక్తి ఉండాలి. పాలు, తేనె కలిపి తాగడం వల్ల ఈ శక్తి పెరుగుతుంది. పాలలో ఉన్న ప్రోటీన్, కాల్షియం, తేనెలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు అనేక రకాల రోగాల నుండి మనల్ని రక్షిస్తాయి. ప్రస్తుత రోజుల్లో బరువు పెరగడం చాలా మందికి సమస్యగా మారింది. దీన్ని తగ్గించడానికి చాలా మంది వివిధ మార్గాలు ప్రయత్నిస్తున్నారు. పాలు, తేనెను కలిపి తాగడం వల్ల కొవ్వు కరగడంలో సహాయపడుతుంది. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గినట్లు అనిపిస్తుంది. తేనెలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. ప్రస్తుత జీవన విధానంలో పలు కారణాల వల్ల చాలా మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. మీరు ఒత్తిడిలో ఉంటే పాలు, తేనె మంచి సహజ ఔషధంగా పనిచేస్తాయి. ఈ రెండింటినీ కలిపి తాగడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. పైగా మనసుకు ప్రశాంతత లభిస్తుంది. పాలలో ఉన్న కాల్షియం ఎముకలను బలపరుస్తుంది. తేనె నరాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మీకు శ్వాస సంబంధిత సమస్యలు ఉంటే. పాలు, తేనె కలిపి తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది. ఇది దగ్గు, శ్వాసకోశ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం మసకబారితే పాలు, తేనెను కలిపి తాగడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. ఇది చర్మానికి సహజమైన కాంతిని అందిస్తుంది. ఇలా పాలు, తేనెను కలిపి తాగడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. బరువు తగ్గడం, రోగనిరోధక శక్తి పెరగడం, మానసిక ఒత్తిడి తగ్గడం వంటి లాభాలు లభిస్తాయి. కాబట్టి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ప్రతిరోజూ పాలలో తేనె కలిపి తాగండి.

## మీరు మటన్, చికెన్ లివర్స్ ని ఇష్టంగా తింటున్నారా..! అయితే ఇది మీ కోసమే..!



చికెన్, మటన్ లివర్ పోషక విలువలతో శరీరానికి మేలు చేస్తాయి. వీటిలో ప్రోటీన్, ఐరన్, సెలీనియం, విటమిన్ బి12, ఫోలెట్, విటమిన్ ఎ లాంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తహీనత నివారణ, మెదడు ఆరోగ్యం, రోగనిరోధక శక్తి పెంపు వంటి ప్రయోజనాలను అందిస్తాయి. అయితే అధికంగా తీసుకుంటే గుండె సంబంధిత సమస్యలు రావచ్చు అంటున్నారు నిపుణులు. నాన్ వెజిటేరియన్ లో చికెన్, మటన్ లివర్ ప్రత్యేక రుచి కారణంగా చాలా మంది తినడానికి ఇష్టపడుతారు. లివర్ ఫ్రై, లివర్ కర్రీ, లివర్ గ్రేవీ వంటివి ఇష్టంగా తింటుంటారు. కానీ దీని ఆరోగ్య ప్రయోజనాలు, నష్టాలను తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. చికెన్ లివర్ అనేక పోషకాలకు అద్భుతమైన మూలం. ఇందులో ప్రోటీన్, ఐరన్, సెలీనియం, విటమిన్ బి12, ఫోలెట్, విటమిన్ ఎ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా విటమిన్ బి12 మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంది. సెలీనియం కేన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చికెన్ లివర్ రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనం కలిగించే అవకాశం ఉంది. అంతేకాకుండా ఫోలెట్ లైంగిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే గుణాలను కలిగి ఉంటుంది. ఉడికించిన చికెన్ లివర్ తినడం వల్ల కొవ్వు శాతం తక్కువగా ఉండి బరువు పెరగకుండా ఉంటుంది. మటన్ లివర్ అంటే కూడా చాలా మంది ఇష్టపడుతారు. ఇందులో విటమిన్ ఎ, డి, బీ12, ఐరన్, జింక్, పొటాషియం, రాగి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ రక్తహీనతను నివారించడంలో శరీరంలోని ఆక్సిజన్ సరఫరాను మెరుగుపరిచే పనితీరును అందిస్తుంది. విటమిన్ బీ12 రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. మటన్ లివర్‌లో ఉండే ఖనిజాలు శరీర ఎంజైమ్ పనితీరును మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటాయి. ఈ చికన్, మటన్ లివర్స్ ని అధికంగా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. గుండె వ్యాధులు, కొలెస్ట్రాల్ సమస్యలు, ఫ్యాటీ లివర్ ఉన్నవారు లివర్ తో చేసిన వంటకాలను ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే కిడ్నీ వ్యాధులు ఉన్నవారు కూడా డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. లివర్ తినే సరైన పద్ధతి లివర్‌ను ఎక్కువగా ఫ్రై చేయకుండా ఉడికించి కూరగాయలతో కలిపి తినడం మంచిది. వారానికి ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే తినడం ఉత్తమం. మటన్ లివర్, చికెన్ లివర్ కంటే ఎక్కువ పోషకాలు కలిగి ఉన్నప్పటికీ లిమిటెడ్ గా తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

## వావ్.. స్టార్ ఫ్రూట్స్ తింటే ఇన్ని లాభాలా..? తెలిస్తే షాకవుతారు..!



కంటి చూపు మెరుగు పడటానికి సహాయం చేస్తుంది. ఈ పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా కళ్లలో శుక్లాలు రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులోని విటమిన్ బి6 మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనివల్ల మెదడు ఉత్తేజకరంగా మారి యాక్టివ్‌గా పనిచేస్తుంది. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచుతుంది. మార్కెట్‌లో మనకు ఎన్నో రకాల వెరైటీ ఫ్రూట్స్ అందుబాటులో ఉంటాయి. ముఖ్యంగా శీతాకాలంలో మరిన్ని రకాల పండ్లు నోరూరిస్తుంటాయి. చాలా మంది ఈ పండ్లను కొని తినడానికి ఆసక్తి చూపుతుంటారు. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ కూడా ఒకటి. ఇది నక్షత్ర ఆకారంలో ఉండి, పసుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఈ పండు రుచిలో మాత్రమే కాదు.. ఆరోగ్యపరంగా మనకు ఎన్నో లాభాలను అందిస్తుందని మీకు తెలుసా.? స్టార్‌ఫ్రూట్‌ని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందుతారని నిపుణులు చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్ రుచిలో తియ్యగా ఉండి క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. వీటిని తీసుకుంటే ఎక్కువ సమయం పాటు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఆకలి వేయదు. దీంతో తీసుకునే ఆహార శాతం తగ్గుతుంది. ఫలితంగా అధిక బరువు తగ్గిపోతుంది. కాబట్టి బరువు తగ్గాలని కోరుకునే వారికి ఈ పండ్లు ఉత్తమమైన ఎంపిక అని చెబుతున్నారు. స్టార్ ఫ్రూట్‌లోని విటమిన్ బి6 శరీరమెటబాలిజంనుపెంచుతుంది. అందువల్ల క్యాలరీలు వేగంగా ఖర్చయ్యి కొవ్వు తగ్గిపోతుంది . స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దాంతో సీజనల్ వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఇంకా, ఈ పండ్లలోని విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది, చర్మం పగలకుండా ఉంటుంది. 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో సుమారు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అసిడిటీ నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది. మలబద్ధకం తగ్గుతుంది. ఈ పండ్లలో పొటాషియం కూడా ఎక్కువగా ఉంటుంది, ఇది రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది. రక్త నాళాల్లోని అడ్డంకులను ,హైబీపీ ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూడటానికి సహాయం చేస్తుంది.

## వర్షపు నీరు మైసమ్మ కుంటలోకి మళ్లించిన కాంగ్రెస్ నాయకుడు



రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ సెప్టెంబర్ 19 (అక్షరం న్యూస్): సిరిసిల్ల పట్టణం చంద్రంపేట నుండి వచ్చే వర్షపు నీరు వృధాగా పోకుండా రగుడుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు బూర యాదగిరి తన సొంత ఖర్చులతో రగుడు సమీపంలోని మైసమ్మకుంటలోకి జెసిబి తో కాలువ తీసి వర్షపు నీరు మళ్లించినారు.

## రాహుల్ ప్రియాంక గాంధీ సేన జిల్లా అధ్య క్షునిగా సభావత్ అనిల్ నాయక్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి /సెప్టెంబర్ 19/ అక్షరంన్యూస్: రాహుల్ ప్రియాంక గాంధీ సేన(కాంగ్రెస్) కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎల్లారెడ్డి మండలానికి చెందిన సభవత్ అ నిల్ ను నియమిస్తూశుక్రవారం ఉత్తర్వులు జారీచేసిట్లు రాహుల్ ప్రియాంక గాంధీ సేన (కాంగ్రెస్) జాతీయ ఉపాధ్యక్షుడు దక్షిణ భారతఇంచార్జ్ లయన్ డాక్టర్ అన్నం వేణు గోపాల్ తెలిపారు ఈ సందర్భంగా అనిల్ నాయక్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ పట్ల ముఖ్యంగారాహుల్ ప్రియాంక గాంధీ కోసం నీతినిజాయితీగా పని చేస్తూరాహుల్ గాం ధీ ప్రధాని అయ్యేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు

## అంత్యక్రియలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే: జాజాల



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్19/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మండల కేంద్రంలో నిఅన్నసాగర్ గ్రామానికి చెందిన వెటర్నరీ డాక్టర్ ఆంజనేయులు మాతృమూర్తి మణె మ్మ మృతి చెందడంతో విషయం తెలుసు కున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారంఅంత్యక్రియలకు హాజ రయ్యారు శోకసంద్రంలో ఉన్న కుటుంబ స భ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల అధ్యక్షుడుజలంధర్ రెడ్డి సొసైటీ చైర్మన్ లు ఎగుల నర్సింలు పటేల్ సాయిలు రాజు నా గం రాజయ్య విఠల్ మంగారెడ్డి మనోజ్ మాజీ సర్పంచ్ నాగరాజు రాములు తదిత రులు పాల్గొన్నారు

## న్యాయవాదుల విధుల బహిష్కరణ



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్19/ అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి బార్ అసోసియేష న్ న్యాయవాదులు శుక్రవారంతమ విధుల నుబహిష్కరించారు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 498(ఏ) ఐపీసీ కేసులో హ నుమాన్ నాయక్ అనిల్ కుమార్ అనే ఇద్ద రు న్యాయవాదులపై జరిగిన దాడిని ఖండి స్తూ తమవిధులను బహిష్కరించారు ఎల్లా రెడ్డిబార్ అసోసియేషన్ అధ్యక్షుడుజిగోపా ల్ రావు అధ్యక్షతన ఏకగ్రీవ తీర్మానం ద్వా రా ఈనిరసనకార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చే సిఅరెస్టుచేసిరిమాండ్ కుపంపాలనిడిమాం డ్ చేశారుఈకార్యక్రమంలో న్యాయవాదు లు సాయి ప్రకాష్ దేశ్ పాండే సతీష్ కుమా ర్ పద్మ పండరి నామ శ్రీకాంత్ శ్రీనివాస్ రా వు నవీద్ సాయిబాబా పాల్గొన్నారు.ఖ

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే: జాజాల

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి సెప్టెంబర్ 19 అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ శుక్రవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివ నగర్ మండ ల కేంద్రానికిచెందిన కోతి కృష్ణారెడ్డి కొన్ని రో జుల క్రితం ప్రమాదవశాత్తు పడి గాయాలై కాలికి శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలు సుకొని ఇంటికి వెళ్లి ఆయనకు పరామర్శిం చి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు అనంతరం గాంధారిమండల కేంద్రం లోని బిఆర్ఎస్ నాయకుడు నాగ్లూర్ మల్లే ష్ సోదరుడు మలయ్య రెండురోజులక్రితం మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులనుపరామర్శించారు ఆయన వెంట రెండు మండలాలకు చెందిన బిఆర్ఎస్ నా



యకులుమాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్త లు ఉన్నారు.

# పునరుద్ధరణ పనుల్లో విఫలమైన ప్రభుత్వం

- వరదలకు కొట్టుకుపోయిన రోడ్లు వంతెన ల మరమ్మత్తుల్లో తీవ్ర జాప్యం
- బస్సులు లేక పండగ పూట ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ప్రమాదమని తెలిసినా తప్పని పరిస్థితు ల్లో ఆటోలను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్19/ అక్షరంన్యూస్:ఇటీవల కురిసిన భారీ వర్షా లకు రోడ్లు వంతెనలు ధ్వంసం కాగా నేటికీ మరమ్మతు పనులుపూర్తి కాకపోవడం కాం గ్రెస్ ప్రభుత్వంతో పాటుఅధికారుల నిర్లక్ష్యా నికి నిదర్శనమనిబిఆర్ఎస్ నాయకులు వి మర్శించారు శు క్రవారంఎల్లారెడ్డి పట్టణ కేం ద్రంలోఏర్పాటుచేసినవిలేకరుల సమావేశం లో బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి ఆదిమూలం సతీష్ గుప్త లు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల నష్టపోయి న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహా రం అందజేసి ఆదుకోవాలని డిమాండ్ చే శారు భారీ వర్షాలతో రహదారులన్ని ధ్వం సం అయ్యాయని వీటి మరమ్మత్తు పనుల ను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చే శారు స్వయంగా సీఎంరేవంత్ రెడ్డి పర్య టించి ఆదేశాలిచ్చినా మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం ప్రభుత్వ చేతగాని తనా నికి నిదర్శనం అన్నారు దసరా పండగ దృ శ్య కామారెడ్డి జిల్లాకు సరైనబస్సుసౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొం టున్నారని గత్యంతరం లేక ప్రమాదమని తెలిసినా తమ ప్రాణాలను అరచేతిలో పె ట్టుకుని ఆటోలను ఆశ్రయిస్తున్నారని తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి సందర్శించినలింగంపేట్ మండ లంలోని లింగంపల్లి బ్రిడ్జ్ ను వెంటనే పూర్తి చేసి దసరా దీపావళి పండగపూట రహదా రిని అందుబాటులోకి తీసుకురావాలని డి మాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ ఎ స్ నాయకులు ఎల్లారెడ్డి వెల్లుట్ల సొసైటీ చైర్మన్ లు ఏగుల నర్సింలు సాయిలు బా రాస నాయకులు శ్రవణ్ కుమార్ ఇమ్రాన్ అరవింద్ గౌడ్ రాజయ్య దేవదాస్ పృథ్వీ రాజ్ దయాకర్ బారాస యువజన నాయ కుడు బబ్లు నాగరాజు రవి తదితరులు పా ల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు ప్రారంభం

**హాజరైన కరీంనగర్ జిల్లా రైతు సంఘం ప్రతినిధులు**




కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్: తెలంగాణ రైతు సంఘం రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులు వరంగల్ నగరంలో పల్లం కన్వెన్షన్ హాల్లో రైతు సంఘం సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార మార్గాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న రైతు వ్యతిరేక విధానాలపై రైతు సంఘం నాయకులకు వివరించారు. ఈ యొక్క శిక్షణ తరగతులకు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. ఈ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర అధ్యక్షులు పోతిరెడ్డి సుధాకర్ రావు, కరీంనగర్ జిల్లా ప్రతినిధులు జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు, జె .జనార్ధన్ రెడ్డి తిప్పరబోయిన శ్రీకాంత్, ఐలయ్య, సదానందం లు ప్రతినిధులుగా హాజరయ్యారు.

## షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

హైదరాబాద్,సెప్టెంబరు19 యంగగ్ -టైగర్ ఎన్టిఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో ఓ యాడ్ షూటింగ్‌లో ఆయన కాలికి గాయమైంది. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే ఆది చిన్న గాయమే అని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎన్టిఆర్‌కు గాయమైందని తెలియగానే ఆయన త్వరగా కోలుకోవాలని అభిమనులు సోషల్‌మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టిఆర్ ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే -టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.

## గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్ పర్సన్, పాలకవర్గ సభ్యులు



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం స్టడీ టూర్ లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ ను సందర్శించినట్టు జమ్మికుంట మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం తెలిపారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్కెట్ నిర్వహణ ఏ విధంగా ఉంది రైతులకు ఏ విధంగా గిట్టుబాటు ధర అదేవిధంగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు రైతులకు ప్రభుత్వం ఏ విధంగా సౌకర్యాలను కనిపిస్తుంది అనే విషయాలపై అధ్యయనం చేసినట్లు చైర్పర్సన్ స్వప్న సదానందం తెలిపారు. అనంతరం మిర్చి మార్కెట్ యార్డ్ లో జరిగే క్రయవిక్రయాలను పరిశీలించారు. మార్కెట్ యార్డులో రైతుల కోసం మార్కెట్ శాఖ అధికారులు, పాలకవర్గం తీసుకుంటున్న నిర్ణయాలను మార్కెట్ కార్యదర్శి చంద్రకళ, శ్రీకాంత్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ స్టడీ టూర్ లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కర్రం సతీష్ రెడ్డి పాలకవర్గ సభ్యులు గడ్డం దీక్షిత్, వోరెం సునీల్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సతీష్, రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, శ్రీకాంత్ రెడ్డి ,తిరుపతి, శ్యామ్, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రాములవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టి జి ఇ జే ఏ సి కన్వీనర్, ఏలూరి శ్రీనివాసరావు

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ సెప్టెంబర్ 19 /అక్షరం న్యూస్ : రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు టి జి ఇ జే ఏ సి కన్వీనర్, ఏలూరి శ్రీనివాసరావు



కుటుంబ సమేతంగా భద్రాద్రి రామున్నీ దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వారికి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ భద్రాద్రి రాముడునీ కుటుంబ సమేతంగా దర్శించుకోవటం పూర్వజన్మ సుగృతమని తెలుపుతూ, ఉద్యోగస్తులు అందరూ కూడా ఒక తాటిపై నిలబడి వారి హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని, త్వరలో ఆశాజనకమైన వార్త ఉద్యోగుస్తులకి ప్రభుత్వం నుంచి వస్తుంది అని ఆశిస్తూ..

ఆలయ ఉద్యోగస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు డెక్క నరసింహారావు గగ్గూరీ బాలకృష్ణతో పాటు పలువురు కార్యవర్గ సభ్యులు అదేవిధంగా భద్రాచలం తాసిల్దారు ధనియాల వెంకటేశ్వర రావు, నరసింహారావు ప్రసాద్ తదితరు ఉద్యోగస్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్త్ నారి సశక్తి పరివార్ అభియాన్

- 71మందిమహిళలకుఉచితవైద్య పరీక్షలు
- డాక్టర్: శరత్ కుమార్

కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్19/ అక్షరంన్యూస్: మహిళలకు మెరుగైన వైద్య సేవలు ఆరోగ్య పరిరక్షనే లక్ష్యంగా కేంద్ర రా ష్ట్ర ప్రభుత్వాలు నూతనంగాస్వస్థనారిస శ క్తి పరివార్ అభియాన్ (ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం) అనే కా ర్యక్రమాన్ని ప్రారంభించాయి



కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం మత్తమాలలో మహిళలకు ఉచిత వై ద్యపరీక్షలునిర్వహించారుమొత్తం71మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించ గా అందులో15 మంది మహిళలకు బీపీ కే సులు10 మందిమహిళలకుడయాబెటిస్ ముగ్గురు మహిళలకు క్షయవ్యాధి పరీక్షలు 9 మంది మహిళలకు రక్త నమూనాలు సేక రించి టీహబ్ కు నిర్ధారణ కొరకుపంపించా రుఈకార్యక్రమంలో డాక్టర్ శరత్ కుమార్ తోపాటు జనార్ధన్ హెచ్ ఈ ఓ సూపర్ వైజ ర్ ఏఎన్ఎమ్ లు ఆశ వర్కర్లు వైద్యసిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# గతం కన్నా వైభవంగా దసరా ఉత్సవాల ఏర్పాట్లు చేయండి ...ఎమ్మెల్యే మక్కాన్సింగ్





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దసరా ఉత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ కోరారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దసరా ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ , దసరా పండుగలను ప్రజలు ఉత్సాహంగా ,ఉల్లాసంగా జరుపుకునేలా ఏర్పాట్లు చేయడానికి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు , విభాగాలు తగు ఏర్పాట్లు చేసి సహకరించాలని కోరారు. సింగరేణి సంస్థ సౌజన్యంతో గత ఏడాది గోదావరి ఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో విజయదశమి రోజున ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది కూడా సింగరేణి సంస్థ గతంలో కంటే మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. దసరా ఉత్సవాల నిర్వహణకు ఎన్టీపీసి సంస్థ నిధులు మంజూరు చేయగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో పనులు జరుగుతున్నాయని అన్నారు. నగరంలో జరుగుతున్న ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరిస్తున్న అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని అన్నారు. గడువు తక్కువగా ఉన్న%శీ%దున ఏర్పాట్లు వేగిర%శీ% చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నగర పాలక సంస్థ ఏర్పాట్లు పర్యవేక్షి%శీ% చాలని అన్నారు.

అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %�ュ% రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ సింగరేణి , ఎన్ టి పి సి , ఆర్ ఎఫ్ సి ఎల్ , జెన్ కో , ఎన్ పి డి సి ఎల్ , పోలీస్ తదితర అన్ని విభాగాల సహకారంతో బతుకమ్మ పండుగ , దసరా ఉత్సవాల నిర్వహణకు కు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. బతుకమ్మ ఆడే , నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం , కీలక ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గోదావరి నది వద్ద కూడా అన్ని విభాగాల సహకారంతో నిమజ్జన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ తదితరులు పాల్గొన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కోరారు . రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఏడు స్వచ్ఛ ఆటో లను ఎం ఎల్ ఎ ప్రారంభి%శీ%చారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు రెసిడెన్సియల్ వెల్ఫేర్ సొసైటీ లు ఏర్పాటు చేసుకొని సమష్టిగా కృషి చేసి తమ ప్రాంతాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. చెత్త బయట పడ వేయకుండా ఇంటి డబ్బాలో వేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 58.00 లక్షలు వెచ్చించి ఏడు ఆటోలను కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ఎం ఎల్ ఎ ,ప్రత్యేకాధికారి ఆదేశాల ప్రకారం ప్రతి డివిజన్ కు ప్రత్యేకంగా ఒక స్వచ్ఛ ఆటో కేటాయించి చెత్త ఎప్పటికప్పుడు తరలించడానికి





చేపట్టడం జరిగిందని అన్నారు. అదే ఆనవాయితీని ఈ ఏడాది కూడా కొనసాగిస్తూ మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేయాలని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ కూడా ఉత్సవాల నిర్వహణలో భాగం పంచుకోవాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఉత్సవాలలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. స్టేడియం లో రావణ వధతో పాటు వినోదభరితమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. అమ్మ వారి విగ్రహాలను ప్రతిష్ఠించే వారు పూర్తిగా రోడ్డును ఆక్రమించకుండా కనీసం అంబులెన్స్ వెళ్ళడానికి దారి ఉంచాలని అన్నారు. అలాగే మండపాల ఏర్పాటు కొరకు రోడ్లు తవ్వవద్దని ప్రత్యామ్నాయ మార్గాలు అనుసరించాలని అన్నారు. రోడ్లను తవ్వుతూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని సమావేశంలో ఎ సి పి ఎం . రమేష్ , సింగరేణి ఆర్ జి వన్ జి ఎం , లలిత్ కుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి , డి జి ఎం సివిల్ వర ప్రసాద్ , ఆర్ ఎఫ్ సి ఎల్ మేనేజర్ శుక్లా , వంశీ కృష్ణ , టి జి ఎన్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , జిల్లా మత్స్య శాఖాధికారి నరేష్ కుమార్ , నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , డిప్యూటీ తహశీల్దార్ బి . లక్ష్మీ , ఫైర్ ఆఫీసర్ రాజేశ%శీ%, ఎన్ టి పి సి అధికారులు సూర్య నారాయణ , కార్తీక్ , వన్ టౌన్ సి ఐ ఇంద్రసేనా రెడ్డి , ట్రాఫిక్ సి ఐ రాజేశ్వర్ రావు , ఎస్ ఐ హరి శంకర్ , సింగరేణి అధికారులు రవీందర్ రెడ్డి , శ్రావణ్ కుమార్ , మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , ముస్తాఫా , నాయకులు తానిపర్తి గోపాల్ రావు , ప్రకాష్ , రమేష్ , రాజి రెడ్డి ఏర్పాట్లు చేయడం జరుగుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఇ ఇ. పి వి రామన్ , పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు .. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం టి జంక్షన్ వద్ద అంబేద్కర్ కూడలిలో మానవ హారం నిర్వహించారు . డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు , సీనియర్ అసిస్టెంట్ సాగర్ , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , జూనియర్ అసిస్టెంట్ సరిత , వార్డు అధికారులు , మెప్మా సి ఓ లు ఊర్మిళ , ప్రియ దర్శిని ,శ్వేత , శమంత , ఆర్ పి లు , జవాన్లు పాల్గొన్నారు

# స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు...!

### ముఖ్య అతిధులుగా బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి..!



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో గోదావరిఖని కళ్యాణ్‌నగర్ ఏరియాలో శుక్రవారం ముందస్తుగా బతుకమ్మ పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి కళ్యాణ్‌నగర్ మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయ బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ వాతావరణాన్ని మరింత హర్షోల్లాసంగా మార్చారు. ఈ వేడుకలకు ప్రధాన అతిథిగా బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జి శ్రీమతి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ, బతుకమ్మ పూలను సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ %-% "తెలంగాణలో ప్రజలందరూ అత్యంత ఆనందంగా జరుపుకునే పండుగలలో బతుకమ్మ పండుగ ఒకటి అన్నారు. ఈ పండుగ ద్వారా మహిళా శక్తి, సంస్కృతి, సంప్రదాయాల ప్రతిభ వ్యక్తమవుతుంది" అని పేర్కొన్నారు.



అలాగే రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలకు పెద్ద ఎత్తున కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. పూల పరిమళాలతో కళ్యాణ్‌నగర్ మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయిందన్నారు... ఈ కార్యక్రమంలో మహిళలు మంజుల రాణి, జయశ్రీ, పద్మజ, స్వప్న, అక్షిత ,ఎస్ రోజా, మమత,స్వప్న, రమ కాంతా దేవీ,శ్రీ లత,అప్పాల రాణి,సంతోషిణి,స్వాతి ,రాణి,స్రవంతి, అన్నపూర్ణ, విద్య , వసంత, సుహాసిని, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా డిగ్రీ కళాశాల యందు ఘనంగా నిర్వహించిన ఫ్రెషర్స్ డే



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 19 /అక్షరం న్యూస్ : స్థానిక మదర్ తెరిసా డిగ్రీ కళాశాల భద్రాచలం నందు, మొదటి సంవత్సరం విద్యార్థులకు సీనియర్ స్టూడెంట్స్ ద్వితీయ తృతీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమం నందు విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి ,మూడు సంవత్సరాల డిగ్రీ కష్టపడి ఇష్టపడి చదివితే 30 సంవత్సరాల జీవితానికి పునాది అని కళాశాల డైరెక్టర్ తోటమల్ల వెంకటరమణ తెలియజేశారు, డిగ్రీ విద్యా ద్వారా ఉన్నత విద్యను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని , విద్య, వినయం, విధేయతలు, వనరులుగా ఉపయోగించుకొని చక్కని క్రమశిక్షణతో ఉన్నత విలువలతో జీవితంలో స్థిరపడాలని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు కోరారు ఈ కార్యక్రమం నందు అధ్యాపక బృందం అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు (మహిళా సాధికారత విభాగం) ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు ...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 19/ అక్షరం న్యూస్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మహిళా సాధికారత విభాగం కన్వినర్ డాక్టర్ రాఘసుమ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణ%శీ% లో ఎర్పాటు చెసిన ముంధస్తు సంబురాలు అంగరంగ వైభవం గా జరుపుకున్నారు. బతుకమ్మ సంబురాలకు ముఖ్య అతిథి గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే జాన్ మిల్టన్ హాజరు అయ్యారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మట్లాడుతు బతుకమ్మ పండుగ విశిష్టతను గొప్పధనాన్ని.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవలు నిర్వహిస్తుంధని కళాశాల విద్యార్థులకువివరించారు. కళశాల సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి హవిలా,డా కపిలభారతి, డా. నాగసమీరా, హిమజ, డా.సుమలత ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీమతి రేవతి ,శరణ్య భవానీ,కల్పన, పూర్ణిమ ,కృష్ణవేణి,ఊర్వసి, కృష్ణవేణి,జ్యోతి,మధులత తధితరులు పాల్గొన్నారు.

## దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం ఆలయ కమిటీ అధ్యక్షులు ఉంగరాల వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 19 /అక్షరం న్యూస్ : శ్రీ శివ ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు ఉంగరాల వెంకట్రావు. శ్రీ శివ ముత్యాలమ్మ తల్లి ఆలయ ఆవరణలో దసరా ఉత్సవాలు నిర్వహించాలని ఆలయ కమిటీ అధ్యక్షులు ఉంగరాల వెంకట్రావు కోరారు. సాయంత్రం ఆలయ ఆవరణలో జరిగిన కమిటీ సభ్యులు మరియు భక్తుల ఈ సమావేశంలో పాల్గొని వారి వారి అభిప్రాయాలు సలహాలు ఇచ్చారు. అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, ఈ కార్యక్రమాలకు భక్తులు ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. తొమ్మిది రోజులు అమ్మవారికి నవరాత్రులు ఉంటాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కమిటీ ప్రధాన కార్యదర్శి పద్మనాభుని రవికుమార్,గౌరవ సలహాదారులు తుమ్మలపల్లి ధనేశ్వరరావు, డాక్టర్ నానుపల్లి నానుపల్లి సత్యం, కోటగిరి ప్రమోద్ కుమార్, ఐడి ప్రభాకర్ చిట్టి, కోశాధికారి బోళ్ల వెంకట్రావు, కోఆర్డినేటర్ బండారు శరత్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి సత్యనారాయణ, ప్రచార కార్యదర్శి పసుపులేటి వెంకట్, ఉపాధ్యక్షులు గంగిరెడ్డి రమణారెడ్డి, చిట్టి నీడి రామలింగేశ్వర రావు, సహాయ కార్యదర్శులు పెరింట్ల శ్రీనివాసరెడ్డి, తోట శ్రీనివాసరావు, మా రెడ్డి శివాజీ, ఉప కోశాధికారి ఆసి ఈశ్వర్ రెడ్డి, మరియు జీనుగు నాగేందర్ రావు, రొయ్యల శ్రీరామ్ మూర్తి, మహిళా కమిటీ వారు టీ. సావిత్రి లక్ష్మీ, తులసి, వెంకట సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంట అమ్ముకోవడానికి రైతులు కాపాస్ కిసాన్ చేసుకోవాలి..ఏవో



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్) రైతు సోదరులు తను పండించిన పచ్చి పంట కనీస మద్దతు ధర పత్తి అమ్మడానికి మొబైల్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని పాపాస్ కిసాన్ పత్తి పంట మద్దతు ధర కు అమ్ముకోవడానికి రైతు సోదరులు "కాపాస్ కిసాన్" అనే మొబైల్ యాప్ ను ఇన్స్టాల్ చేసుకోనీ రిజిస్ట్రేషన్ ఓటిపి ద్వారా చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. మరింత సమాచారం కొరకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి అని కోరారు.

## మల్యాలపల్లి అల్లూరు గ్రామాల్లో విశ్వవిద్యాలయ బృందం నాణ్యమైన విత్తన సాగు పరిశీలన



జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

"ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం" కార్యక్రమం కింద ఈ వానకాలం సాగు కోసం రైతులకు వరి, పెసర విత్తనాలను పంపిణీ చేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బృందం శుక్రవారం రామగుండం మండలంలోని మాల్యాలపల్లి, అల్లూరు గ్రామాల్లో విత్తనోత్పత్తి క్షేత్రాలను పరిశీలించింది. ఈ సందర్భంలో రైతులు సాగు చేస్తున్న పొలాలను తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ %ఽ% శాస్త్రవేత్త డా. బి. హరికృష్ణ, మండల వ్యవసాయాధికారి కె. ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు విత్తనోత్పత్తిలో పాటించవలసిన పద్ధతులు, మెళకువలను అధికారులు వివరించారు. రైతులకు యూరియా పంపిణీ

### యూరియా పంపిణీ


మేడిపల్లి రైతు వేదికలో ఈ రోజు మధ్యాహ్నం 1 గంట నుండి రామగుండం మండలానికి చెందిన 87 మంది రైతులకు 12.15 మెట్రిక్ టన్నుల యూరియా బస్తాలను సజావుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధికారులు రమేష్, ప్రవీణ్ తో పాటు మండల వ్యవసాయాధికారి కె. ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారి కె. శ్రీకాంత్ పాల్గొన్నారు. రైతులు కూడా ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యూరియా బస్తాలు పొందారు.

## రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయండి.



మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 19/అక్షరం న్యూస్ :-ఈ నెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ విలీన సభ పోస్టర్ ను మహబూబాబాద్ జిల్లా పెనుగొండ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎస్.కె .మదార్ మాట్లాడుతు దేశంలో ప్రజలను విభజించి పాలించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చేస్తున్నాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందుత్వ ఫాసిజం పేరుతో ప్రజల మధ్యన మతకల్లోలం సృష్టిస్తూ మైనారిటీ వర్గాల హక్కులకి భంగం కలిగిస్తున్నాయని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న అన్యాలను,అక్రమాలను ప్రశ్నించే వాళ్ళపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీలకు, ప్రజలకు రక్షణ గా ఉన్న విప్లవ కారులను ఎన్ కౌంటర్ పేరుతో హత్యలు చేస్తుందని అన్నారు. ఈదేశంలో ప్రశ్నించే గొంతుకలను తొక్కి పడుతూ మాట్లాడే హక్కు లేకుండా ప్రభుత్వం చేయాలని చూస్తోందన్నారు. అందుకనే ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న విప్లవ సంస్థలు ఐక్యం కావాల్సిన అవసరం, ఆవశ్యకత ఉందని అన్నారు. సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ ( ఎంఎల్)న్యూ డెమోక్రటిక్ రెవల్యూషనరీ పార్టీలు విలీనం అవుతున్నాయని ఇకనుండి రెండు విప్లవ సంస్థలు సిపిఐ ( ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీగా ప్రజల కోసం పని చేయాలనే నిర్ణయానికి వచ్చాయని అన్నారు. ఈనెల 24న బయ్యారంలో జరిగే రెండు విప్లవ సంస్థల విలీన సభలో ప్రజలు,ప్రజాస్వామిక వాదులు,విద్యార్థి,మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో పార్టీ,ప్రజాసంఘాల రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి,కన్నంతరెడ్డి,భాస్కర్ రెడ్డి,నల్ల యాకయ్య,దారావత్ సుమన్,శంకర్, వీరస్వామి,యాకయ్య లక్ష్మణ్.బాలు తది తరులు పాల్గొన్నారు.

## ఏనుగు నరసింహారెడ్డి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన రవీంద్ర చారి



ఓదెల/పెద్దపల్లి సెప్టెంబర్ 19(అక్షరం న్యూస్)

మహబూబ్‌నగర్ జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ ఏ నుగు నరసింహారెడ్డిని రాష్ట్ర భాషా, సాం స్కృతిక శాఖ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఏనుగు నరసింహారెడ్డిని నియమించినందుకు. యువ కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మణ పల్లి రవీంద్ర చారి హర్షం వ్యక్తం చేశారు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తెలంగాణ సాహితీ అకాడమీ తొలి కార్యదర్శిగా అందరి మన్ననలు పొందినారు తెలుగు ప్రపంచ మహాసభల నిర్వహణలో సాహిత్య పరిషత్%శ్రీ% లో పూర్వ తొలి అధ్యక్షులు నందిని సిద్దారెడ్డి తో కలిసి చేసిన కృషి అమోఘం అని తెలిపారు ఈ సందర్భంగా డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్ టి పి స అధికారుల స్పందన వెల్ఫేర్ క్లబ్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అధికారులు

**సెక్రటరీగా ఎన్ కే సోనీ.. కోశాధికారిగా ఇద్దరికీ సమానంగా ఓట్లు**





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 19 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి అధికారుల. స్పందన వెల్ఫేర్ క్లబ్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. సుమారు 400 మందికి పైగా అధికారులు ఓట్లు వేశారు.

ఎన్టిపిసి రామగుండం స్పందన వెల్ఫేర్ బాడీ 2025 సంవత్సరానికి సంబంధించిన ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఎన్నికల కమిటీ నేడు అధికారికంగా ఫలితాలను ప్రకటించింది.

ఈ ఎన్నికల్లో ఎక్కువ పదవులకు పోటీ లేకుండా అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారి పదవి మాత్రమే హోరాహోరీగా సాగింది. ఈ పదవికి ఇద్దరు అభ్యర్థులు సమాన ఓట్లు పొందగా, చివరకు నియమావళి ప్రకారం టాస్ నిర్వహించగా ప్రస్తుత కోశాధికారి శ్రీ సుజన్ మణిక్ సిన్హా విజయం సాధించారు. కోశాధికారిగా ముగ్గురు పోటీ పడగా చైతన్యకు సుజన్ మాణిక్ కు 139 ఓట్లు వచ్చాయి. రెండు ఓట్లు చెల్లె లేదు. మరో అభ్యర్థికి 68 ఓట్లు వచ్చాయి. దీంతో టాస్ ద్వారా ఫలితం ప్రకటించారు.

ఎన్నికల్లో విజయం సాధించిన క్లబ్ సభ్యులు

సెక్రటరీ : ఎన్.కే. సోని

జాయింట్ సెక్రటరీ : సౌరభ్ కుమార్ వర్మ

కోశాధికారి : సుజన్ మణిక్ సిన్హా (టాస్ ద్వారా విజయం)ఆర్గనైజింగ్ సెక్రటరీలు : రాజన్ కుమార్, శుభకాంత్ తివారి, డా. పూజా చౌధరీ, కె. గంగారాం, ప్రణవ్ కుమార్ ప్రజాపతిఎన్నికల ప్రక్రియను నితేష్ కుమార్ హిమాన్షు జైన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, కొత్త బృందం క్లబ్ కార్యకలాపాలను మరింత చురుకుగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

న్యూఢిల్లీ,సెప్టెంబర్19అక్షరం న్యూస్

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించ కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం...వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోదీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాలు ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఏపి సిఎం చంద్రబాబు అన్నారు. ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తు పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఏపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఏపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోదీ సర్కారు పట్టించు కోలేదు. ఆ తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడ్రనైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోదీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.



# దేశంలో నీటియాజమాన్య లోపం

**ఏటా వరదలు వస్తున్నా కాపాడుకోలేని దుస్థితి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్19(అక్షరం న్యూస్)

వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవడం లేదు. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్ధతులను అవలంబించడం లేదు. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగుతున్నా నిర్లక్ష్యంతో ప్రజలను బలి చేస్తున్నారు. వరదలతో సామాన్యులు నిండా మునిగినా పాలకుల్లో చలనం రావడం లేదు. దేశంలో జాతీయ జలవిధానం కూడా అమలు కావడం లేదు. ప్రధాని మోదీ నదుల అనుసంధానం గురించి గొప్పలు చెప్పినా పదకొండేళ్లుగా ఆయనకూడా చేసింది శూన్యమనే చెప్పాలి. వరదప్రాంతాల ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించి వారు వరద బారినపడకుండా చేయడం లేదు. వివిధ రాష్ట్రాల్లో చెరువులను మింగిన పాపానికి ఇటీవల కురిసిన వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. గతంలో ఎప్పుడూ లేనంతగా దేశంలో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయా ల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలి వరదలకు ఉత్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. తాజాగా కూడా అలాంటి పరిస్థితిని చూస్తున్నాం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వర్షాలతో నష్టపోయిన రైతులకు అండగా నిలిచి వారిని ఆదుకునే ప్రయత్నం చేయాలి. అందుకు జాతీయ జలవిధానం కూడా అవసరమని గుర్తించాలి. జలవిధానంతో నదులను దారి మళ్లించగలిగితే నీటి కటకటలు రావు. ఈ యేడు వర్షాలు విపరీతంగా పడడమే గాకుండా వరదలు పొంగి నదులన్నీ ఉప్పొంగు తున్నాయి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి.

# కాంతార చాప్టర్-1 ముహూర్తం ఫిక్స్



కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హెూంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.

## ఎన్ని ఏమైనా క్రెడిట్ మాత్రం అరవింద్‌కే : బండ్ల గణేశ్



చిన్న సినిమాగా వచ్చి టాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న చిత్రం 'లిటిల్ హార్ట్స్' ఈ చిత్రంపై టాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ మౌళి తనుజ్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు సాయి మార్తండ్ దర్శకత్వం వహించగా.. ఆదిత్య హాసన్ నిర్మించారు. రాజీవ్ కనకాల, అనితా చౌదరి, సత్య కృష్ణన్ వంటి నటులు కూడా ఇందులో ముఖ్య పాత్రలు పోషించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం యూత్ ఎంటర్‌టైనర్‌గా వచ్చి సూపర్‌హిట్‌ను అందుకుంది. దీంతో ఈ సినిమా సక్సెస్ మీట్‌ను గురువారం ఏర్పాటు చేశారు మేకర్స్. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ రాగా.. బండ్ల గణేష్, అల్లు అరవింద్ ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. అయితే ఈ వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. అల్లు అరవింద్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. లిటిల్ హార్ట్స్ సినిమాను ప్రమోట్ చేసి ఇంత పెద్ద హిట్ చేసింది బన్నీ వాసు, వంశీ నందిపాటి అయిన క్రెడిట్ మొత్తం అరవింద్‌కే పోతుంది. వాళ్లు ఎంత కష్టపడిని చివరికి ఇది అరవింద్ సినిమా అంటున్నారు. దాంతో క్రెడిట్ అల్లు అరవింద్‌కే వస్తుంది అంటూ ఆటపట్టించాడు బండ్ల గణేష్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

## హ్యాట్రిక్ విక్టరీపై కన్నేసిన టీమిండియా

ఆసియాకప్ లీగ్ దశ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రూప్- ఏలో ఇప్పటికే సూపర్-4కి వెళ్లే జట్లపై అవగాహన రావడంతో ఈ మ్యాచ్ అప్రాధాన్యంగా మారిపోయింది. సూపర్-4లో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఈ మ్యాచ్ ను భారత్ ఉపయోగించుకోనుంది. అలాగే జట్టులోని రిజర్వ్ ప్లేయర్ల సత్తా ను కూడా పరీక్షించనుంది. ఇక ఈ మ్యాచ్ అబుధాబిలో జరుగనుండగా, కచ్చితంగా బౌలింగ్ లైనప్ నుంచి మార్పులు ఎదురయ్యే అవకాశముంది. పిచ్ పేసర్లకు అనుకూలిస్తుండటంతో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. ఈ ఫార్మాట్లో 99 వికెట్లు తీసిన అర్షదీప్.. మరో వికెట్ తీస్తే వంద టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. అతనితోపాటు హర్షిత్ రాణాను కూడా ఆడించే అవకాశముంది. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ లలో ఒకరికి విశ్రాంతినివ్వవచ్చు. ఈ టోర్నీలో రెండు మ్యాచ్ లు ఆడినప్పటికీ, మిడిలార్డర్లోని ముగ్గురు బ్యాటర్లు మాత్రం ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, సంజూ శాంసన్ కు అస్సలు బ్యాట్ పట్టే అవకాశం రాలేదు. ఈ క్రమంలో ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపించే అవకాశముంది. ఇక వరుసగా విఫలమవుతున్న శుభమాన్ గిల్ కు విశ్రాంతినిచ్చి, అతని స్థానంలో శాంసన్ ను ఓపెనర్ గా పంపించే అవకాశముంది. ఇదే జరిగితే అదనపు బ్యాటర్ గా రింకూ సింగ్ ని తీసుకునే అవకాశముంది. ఇక బ్యాటింగ్ లో అభిషేక్ శర్మ, తెలుగు స్టార్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా విధ్వంసమే టార్గెట్ గా బరిలోకి దిగి, ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తున్నారు. మరోసారి అలాంటి ఫీట్ నే ఒమన్ పై భారత అభిమానులు కోరుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక భారత్, ఒమన్ జట్లు తొలిసారి అంతర్జాతీయంగా ముఖాముఖిగా తలపడనున్నాయి.

# రికార్డులు సృష్టిస్తున్న మిరాయ్



యంగ్ హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా కేవలం ఐదు రోజుల్లోనే 100 కోట్ల మార్క్ దాటగా, 7 రోజుల్లో రూ.112.10 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియాలో స్పెషల్ పోస్టర్ ద్వారా షేర్ చేశారు. తెలుగు సినీ రంగంలో కొత్త ప్రయోగాలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. మంచి కంటెంట్‌తో వస్తే హీరో ఎవరన్నది పట్టించుకోకుండా హిట్ చేస్తామని ప్రేక్షకులు మరోసారి నిరూపించారు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే 'మిరాయ్'. తేజ సజ్జా హీరోగా, మంచు మనోజ్ శక్తివంతమైన విలన్ పాత్రలో నటించిన ఈ చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా, కంటెంట్ పరంగా కూడా ప్రశంసలు అందుకుంది. సైన్స్ ఫిక్షన్, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుగా సాగే ఈ కథలో 'మహాబీర్ లామా' పాత్రలో మంచు మనోజ్ కొత్తగా కనిపించగా తేజ సజ్జా మరోసారి తన నటనతో యూత్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని విజువల్స్, కథనం, టెక్నికల్ ప్రెజెంటేషన్‌తో కొత్త రేంజ్‌లో సినిమాను తీర్చిదిద్దాడు. వీఎఫ్ఎక్స్ వర్క్, యాక్షన్ సీక్వెన్సులు హాలీవుడ్ స్థాయిలో ఉండటంతో ప్రేక్షకులు వెండితెరపై మళ్లీ మళ్లీ చూసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ భారీ బడ్జెట్‌తో రాజీ లేకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో రితికా నాయక్ , శ్రియా చరణ్, జగపతిబాబు తదితరులు కీలక పాత్రల్లో నటించారు.




# సూపర్-4కి లంక, బంగ్లాదేశ్



ఆసియాకప్ 2025 సూపర్-4 జట్లపై స్పష్టత వచ్చింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆఫ్గానిస్తాన్ పై శ్రీలంక 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో గ్రూప్-బి నుంచి లంకతోపాటు బంగ్లాదేశ్ సూపర్ -4కి చేరుకుంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి ఇండియా, పాకిస్తాన్ లు ఈ దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. అబుధాబిలో జరిగిన ఈమ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ స్టన్నింగ్ ఫిఫ్టీ (22 బంతుల్లో 60, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) సిక్సర్ల వర్షం కురిపించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నువాన్ తుషారకు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ కు దిగిన లంక.. 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 171 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (52 బంతుల్లో 74 నాటౌట్, 10 ఫోర్లు) తో మెరిసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఈ విజయంతో టోర్నీ నుంచి ఆఫ్గాన్ నిష్క్రమించింది. ఇప్పటికే హాంకాంగ్ కూడా నాకౌట్ అయిన సంగతి తెలిసిందే. దీంతో లంకతోపాటు బంగ్లా కూడా సూపర్-4కి అర్హత సాధించాయి.

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు శుభారంభం దక్కలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ (14), సాదిఖుల్లా అటల్ (18) త్వరగానే పెవిలియన్ కు చేఆరు. మిడిలార్డర్ కూడా విఫలం కావడంతో ఓ దశలో 79 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దవలో రషీద్ ఖాన్ (24) తో కలిసి నబీ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి, జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఆఫ్గాన్ భారీ స్కోరు సాధించగలిగింది. కాస్త పెద్ద టార్గెట్ తోనే బరిలోకి దిగిన లంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న పతుమ్ నిసాంక (6), కమిల్ మిషార (4) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో కుశాల్ పెరీరా (28) తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని మెండిస్ నెలకొల్పాడు. వీరిద్దరూ ఆఫ్గాన్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని, మూడో వికెట్ కు 45 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ ను కుదుట పర్చారు. ఆ తర్వాత పెరీరా ఔటైనా, మెండిస్ మాత్రం జోరు తగ్గించలేదు. 40 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. కమిందు మెండిస్ (26 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అబేధ్యమైన ఐదో వికెట్ కు వీరిద్దరూ 52 పరుగులు జోడించడం విశేషం. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిచి, అజేయంగా లంక నిలవడం విశేషం. శనివారం నుంచి సూపర్-4 మ్యాచ్ లు ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో బంగ్లాతో లంక తలపడనుంది.



## తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్?లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్?తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. డివోర్స్? తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్?షిప్?లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య, నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్?తో రిలేషన్?షిప్?లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్?కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్?షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్- జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్? మ్యాచ్?లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్?కతాతో మ్యాచ్?లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609